
ఈనాడు కృష్ణా
గురువారం 17 ఆగస్టు 2017 16 పేజీలు

ఆలోచన బాగుంది..
న్యూస్‌టుడే పరిశీలన
అక్రమం పారుతోంది...



అన్నదాత పంట పండడమే లక్ష్యమన్నారు.. వేల క్యూసెక్కుల నీళ్లు వదులుతున్నారు.. కాలువల మరమ్మతులకు రూ.కోట్లు మంచి నీళ్లలా ఖర్చు చేశారు..
ఆధునికీకరణ పనులు పూర్తయితే కాలువ గట్లు సుందరంగా ఉంటాయన్నారు. పార్కు మాదిరి పచ్చగడ్డితో లాన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. కాలువల వెంబడి పెద్ద వృక్షాలను నరికివేశారు.. రహదారులు ఏర్పాటు లేదు.. పచ్చదనం మచ్చుకైనా కనిపించదు సరికదా.. ఒక్క మొక్క కూడా నాటలేదు. చేసిన పనులు చేతులు మారాయి. అక్రమాలు వెలుగు చూశాయి. కాలువలు గతులు తప్పాయి.. నీళ్లు కిందికి ఇంకిపోకుండా అడుగున కాంక్రీట్ పనులు చేయాలి. అలా ఎక్కడా చేయకపోవడంతో ప్రకాశం బ్యారేజీ వద్ద విడుదల చేసిన నీళ్లు చివరి వరకూ సాగకుండా మధ్యలోనే ఇంకిపోతున్నాయన్నది రైతుల వాదన..

డెల్టా కాలువలకు రూ. 700 కోట్ల ఖర్చు..

ఇష్టానుసారం మరమ్మతుల్లో మార్పులు

చేతులు మారిన పనులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే

డెల్టా ఆధునికీకరణ పనులు రూ.1000 కోట్లతో ప్రారంభమై నేటికీ సాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే రూ. 700 కోట్ల మేర పనులు పూర్తయ్యాయి. మిగులు పనులకు 2018 ఆగస్టు వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. రూ. కోట్లు మింగిన కాలువలు నీటిని రైతులకు అందించటంలో విఫలమయ్యాయి. ప్రకాశం బ్యారేజీ ఎగువన నీరు లేకపోవటం వల్లనే దిగువ ప్రాంతాలకు సాగు నీటి సమస్య వస్తుందని, ఆధునికీకరణ పనులు కారణం కాదని అధికారులు తెలిపారు. కారణం ఏదైనా సాగునీరు మాత్రం అందలేదు. 2008లో గుత్తేదారులకు పనులు అప్పగించారు. అన్ని కోణాల్లోనూ ఆలోచన చేసి ఏడాది కష్టపడి కొందరు అధికారులు అంచనాలు తయారు చేశారు. ప్రభుత్వం మారటంతో ఆ పనుల్లో కొన్ని రద్దయ్యాయి. పనులు చేతులు మారేసరికి నిధులు కూడా కరిగిపోయాయి. డెల్టా ఆధునికీకరణను అందిపుచ్చుకున్నవారికి ఎంతో కొంత ముడుపులు అందాయి. నీటిని అందిపుచ్చుకోవాలనుకున్న రైతులు మాత్రం దగా పడ్డారు.

ప్రతిపాదనలు

గత ప్రభుత్వ హయాంలో రూ. 3 వేల కోట్ల అంచనాలతో 16 ప్యాకేజీలతో డెల్టాలోని కాలువలను ఆధునికీకరించాలని భావించారు. ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. టెండర్లు పూర్తయ్యాయి. ఆ తర్వాత 7 ప్యాకేజీలకు మాత్రమే ఆమోదం లభించింది.

పనులిలా: డెల్టా ఆధునికీకరణ పనులు రూ. 1000 కోట్ల అంచనాలతో ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం నాలుగు సంవత్సరాల సమయాన్ని కేటాయించింది. 2012 ఆగస్టు నాటికి

(మిగతా 2వ పేజీలో)



➻ సాతులూరు వద్ద బంటుమిల్లి కాలువపై వంతెన నిర్మించారు. ఐదేళ్లు దాటకుండానే దీనికి సంబంధించిన పిల్లర్లు మట్టిలోనికి దిగిపోవటంతో వంతెన కూలే పరిస్థితిలో ఉంది. అందుబాటులో ఉన్న అధికారులు వెంటనే వచ్చి వంతెన కూలకుండా కొంత మేర పనులు చేపట్టారు. మరికొన్ని చర్యలకు సమాయత్తం అవుతున్నారు. అప్రోచ్ రోడ్లు పూర్తి కాకుండానే వంతెన కూలే స్థితికి చేరింది.

➻ రూ. కోటి అంచనాతో గుడ్లవల్లేరు వద్ద ప్రారంభించిన లాకుల నిర్మాణం పునాది దశలోనే మట్టి కరిగి కట్టడం ఒరిగిపోయింది. ఈ నిర్మాణం ఇప్పుడు పునర్నిర్మాణ దశలో ఉంది.



ఆధునికీకరణ పనుల్లో ఈ ఏడాది నిర్మించిన కల్వర్టు (పాత చిత్రం)



నీలిపూడిలో నీరు లేక బీటలు వారుతున్న భూమి



కింగ్స్ ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌లను గజమాలతో సత్కరిస్తున్న రాజధాని రైతులు

అమరావతి సిగలో
అత్యున్నత సంస్థ

- ఘనంగా కింగ్స్ కళాశాల ఆసుపత్రికి శంకుస్థాపన
- వచ్చే ఏడాది అక్టోబరు 2 నాటికి తొలి దశ పూర్తి
- రాజధానిలో అత్యున్నత సంస్థల రాకకు కృషి
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

ఈనాడు - అమరావతి

నవ్యాంధ్ర అభివృద్ధిలో బుధవారం మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది. ఏడాదిన్నర క్రితం వచ్చిన ప్రతిపాదన ఎట్టకేలకు వాస్తవ రూపం దాల్చింది. అమరావతిలో ఎయిమ్స్, బీఆర్‌షెట్టి ఆసుపత్రి సముదాయం, అమృత, ఎస్ఆర్ఎం, విట్ విశ్వవిద్యాలయాల సరసన కింగ్స్ ఆసుపత్రి చేరింది. ఐరోపా ఖండంలోనే పేరెన్నికగల కింగ్స్ ఆసుపత్రికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా విజయవాడలో బుధవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించింది. దాదాపు 150 ఎకరాలలో ఏర్పాటు కానున్న ఈ సంస్థలో వైద్య, నర్సింగ్ కళాశాలలతో పాటు, వివిధ అంశాలకు సంబంధించి పరిశోధన కేంద్రాలు రానున్నాయి. వచ్చే ఏడాది అక్టోబరు, 2వ తేదీ నాటికి

(మిగతా 2వ పేజీలో)

దసరా మరింత వైభవంగా..

- నగరోత్సవం కనులపండువగా నిర్వహిస్తాం
- ఎక్కువ మంది తిలకించేలా తెప్పోత్సవం
- ఈనాడు-ఈటీవీతో దుర్గగుడి ఈవో సూర్యకుమారి




ఈనాడు-విజయవాడ

ఇంద్రకీలాద్రిపై జరగబోయే దసరా శరన్నవరాత్రోత్సవాలలో ఉచిత దర్శనం చేసుకునే సామాన్య భక్తులకే తమ తొలి ప్రాధాన్యం ఉంటుందని దుర్గగుడి ఈవో సూర్యకుమారి వెల్లడించారు. ఈ ఏడాది నగరోత్సవాన్ని కనులపండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొండపైకి వెళ్లి అమ్మవారిని దర్శించుకోలేని భక్తుల కోసం ఈ వేడుకను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. శరన్నవరాత్రోత్సవాలు జరిగే అన్ని రోజులూ నగరోత్సవం వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమె చెప్పిన విశేషాలు ఇవి.

❖ అమ్మవారి రూపాలతో పాటు ఆలయం మొత్తం పూలతో అలంకరిస్తాం. తెప్పోత్సవం సైతం ఈ ఏడాది వైభవంగా నిర్వహిస్తాం.

తెప్పోత్సవాన్ని గతంలో కొద్దిమంది మాత్రమే దుర్గాఘాట్‌లో కూర్చుని తిలకించేవాళ్లు. ప్రస్తుతం పున్నమీ ఘాట్ మీదుగా వెళ్లడంతో అక్కడ కూడా భక్తులు కూర్చుని తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో కంటే నాలుగురెట్లు

(మిగతా 2వ పేజీలో)



ఆలోచన బాగుంది.. అక్రమం పారుతోంది..

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి కావాలి. పూర్తి చేయలేకపోతే ఆ గుత్తేదారు ప్రభుత్వానికి జరిమానా చెల్లించాలి. ఈ నిబంధనలతో ఒప్పందం కుదిరింది.

❖ దోసపాడు, గుడివాడ కాలువలను 10, 11 ప్యాకేజీలుగా రూ.130 కోట్లు కేటాయించారు.

❖ 13వ ప్యాకేజీ కౌతవరం దిగువ కాలువకు రూ.133 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి.

❖ దివిసీమ కాలువకు కృష్ణా కరకట్ట పనులతో కలిపి రూ.600 కోట్లు కేటాయించారు.

❖ 14వ ప్యాకేజీకి రూ. 70 కోట్లు కేటాయించారు. అన్ని ప్రాంతాలలోనూ పనులు ప్రారంభమై నత్తనడక సాగాయి. తొలి దశలో మట్టి పనులు పూర్తి చేశారు.

❖ ఆరోపణల వెల్లువ: పనులు ప్రారంభంతోనే ఆరోపణలు వెల్లువెత్తాయి. పనుల్లో, మట్టిలో నాణ్యత లేదని, వేసే కట్టలు కరిగిపోతాయని ఆరోపణలు రాగా అప్పటి ప్రభుత్వం, అధికారులు ఆరోపణలను పరిగణనలోకి తీసుకోలేదు. ప్రతిపక్షం ఈ ఆరోపణలు చేస్తోందని పక్కకు నెట్టేశారు. మట్టి పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి. 13వ ప్యాకేజీలో బంటుమిల్లి కాలువ పనులు చేశారు. కట్టల మీద పోసిన మట్టి కొంత మేర కరిగి కాలువల్లోకి చేరింది. అక్కడే కొంత మేర పూడుకుపోయింది. పూడిక మట్టి తీసేందుకు నీరు- చెట్టులో ఆధునికీకరణ పనులు పూర్తి కాకుండానే చేపట్టారు. ఈ కాలువ పరిధిలో అనేక అక్రమాలు జరుగుతున్నా కొందరు అధికారులు చూస్తూ ఉండిపోయారు. ❖ ప్రభుత్వం మారింది. ఆధునికీకరణ పనుల్లో మార్పులు చేర్పులు వచ్చాయి. ఒక పర్యాయం ఒప్పందం కుదిరాక పనుల్లో మార్పు ఉండదని గట్టిగా చెప్పిన ఉన్నతాధికారులు ప్రభుత్వం మారగానే మెత్తపడిపోయారు. తమ ప్రభుత్వం వస్తే ఆధునికీకరణలో అక్రమాలను ఎండ గడతామంటూ చిందులు వేసినా నేతలు ఇప్పుడీ విషయంలో నోరు మెదపలేదు. వారికి అనుకూలంగా రైతుల పేరుతో పనులను మార్చుకున్నారు. రైతులు కోరిన పనులు చేస్తే వారికి ఉపయోగమని ,నాలుగు గోడల మధ్య అధికారులు తయారు చేసిన ప్రతిపాదనల వల్ల ఫలితం ఏమిటని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అనేక పనులను ఆధునికీకరణ చిట్టా నుంచి తొలగించారు. ప్రతి ఏటా కొత్తవి ప్రతిపాదిస్తున్నారు. ❖ 13వ ప్యాకేజీలో గత ఏడాది రూ.10 కోట్ల పనులను ప్రతిపాదించారు. వచ్చే ఏడాదికి రూ. 20 కోట్ల పనులకు ప్రతిపాదనలు వెళ్లాయి. ఈ ప్యాకేజీలో 50 శాతం ఆధునికీకరణ పనులు రద్దు చేశారు.

❖ **రహదారులు వద్దు:** గుడ్లవల్లేరు నుంచి బంటుమిల్లి వరకు కాలువ గట్టుపై ఒక వైపున 1.80 మీటర్ల వెడల్పున గ్రావెల్‌తో రహదారి వేయాలి. ఈ పనిని రద్దు చేశారు. ఎందుకంటే గట్టుపైన రోడ్డు పోస్తే కాలువలు తవ్వినప్పుడు ఆ మట్టిని ఎక్కడ పోయాలంటూ ప్రశ్నించి ఆ పనిని రద్దు చేశారు. వాటికి అంచనాలు తయారు చేసింది కూడా ఆ అధికారులే.

❖ **లైనింగ్ వద్దు:** బంటుమిల్లి, పోల్‌రాజు, క్యాంప్‌బెల్ కాలువల పరిధిలో కౌతవరం లాకు వద్ద నుంచి 10 కిలోమీటర్ల మేర కాలువలో కాంక్రీటుతో లైనింగ్ పనులు చేయాలి. కట్టలకు రెండు వైపులా కూడా లైనింగ్ చేయాలి. ఈ పనికి రూ. 40 కోట్ల మేర అంచనాలు ఉన్నాయి. ఈ పనిని రద్దు చేశారు. ఎందుకంటే కాలువలకు లైనింగ్ చేస్తే భూగర్భ జలాలు తగ్గిపోతాయని, ఆ గ్రామాల పరిధిలో బావుల్లో నీరు ఊరదని నిలిపి వేశామన్నారు. ఇటువంటి విషయాల్లో కూడా పరిజ్ఞానం లేకుండానే అంచనాలు ఎలా వేశారో అధికారులకే తెలియాలి.

❖ **రద్దయిన సీడ్‌బెడ్ ట్యాంకులు:** 13వ ప్యాకేజీలో 800 సీడ్‌బెడ్ ట్యాంకులను ప్రతిపాదించారు. 5 మీటర్ల వెడల్పు, 5 మీటర్ల పొడవు, మీటరు లోతున్న 800 ట్యాంకులను ఆధునికీకరణ పనుల్లో చేర్చారు. వీటి కారణంగా రైతుల నారుమడులకు అవసరమయిన నీరు నిల్వ ఉంటుందన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రస్తుత సేద్యపు కుంటల మాదిరీగా వీటిని ఎక్కడ తవ్వాలన్న ఆలోచన వచ్చింది. కాలువ పొడవునా ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉండగా వాటి తొలగింపు అధికారుల వల్ల కాలేదు. గుంతలు తవ్వేందుకు స్థలాలు లేక ఆ పనులను రద్దు చేశారు. మిగిలిన నిధులతో కాలువలకు అవసరమయిన చోట సిమెంటు గోడలు నిర్మించారు.

❖ **పైపుల మార్పు:** బంటుమిల్లి కాలువలో రైతులు వారి అవసరానికి అనుగుణంగా పైపులను ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు వీటిని గుర్తించారు. నిబంధనల మేర పైపు ఎంత ఎత్తులో ఉండాలో అంచనాలు వేశారు. 1500 పైపులను మార్చేందుకు ఆధునికీకరణలో ప్రతిపాదించారు. ఈ మార్పుకు రైతులు అంగీకరించలేదు. 150 పైపుల వరకు మార్పులు చేసి మిగిలినవి వదిలేశారు. ఇందుకు సంబంధించిన నిధులు మిగిలిపోయాయి.

❖ **లాకుల నిర్మాణం ఇలా:** కమలాపురం, గుడ్లవల్లేరు వద్ద కొన్ని బ్రాంచ్ కాలువల పరిధిలో లాకులు ఏర్పాటు చేశారు. తలుపులు బిగించారు. అక్కడక్కడ నీటి సంఘాలు ప్రతిపాదించిన మేర కాంక్రీటు గోడలు కట్టారు.

❖ **చర్యలేవీ?:** ఆధునికీకరణ పనుల్లో అనేక అక్రమాలు చోటు చేసుకున్నా ఎవరిపైన కూడా చర్యలు లేవు. తప్పిదాలను కప్పిపుచ్చుకొని ముందుకు పోతున్నారు. మిగులు నిధులతో వచ్చే ఏడాది కూడా పనులు సాగనున్నాయి. ❖ ఆధునికీకరణ పనుల నిధులు కరిగిపోయాయి. ప్రధాన గుత్తేదారులు ఒకరయితే ఉప గుత్తేదారులు మరో ఒకరు. అక్కడ నుంచి మరో కొన్ని చేతులు మారి పనులు సాగాయి.



కొమ్మాళ్లపూడి పరిధిలో నీరు లేక వాడిపోతున్న మొలకలు

కొంప ముంచింది



150 ఏళ్ల చరిత్ర కలిగిన బంటుమిల్లి కాలువకు డెల్టా ఆధునికీకరణ పనులే కొంప ముంచాయి. మూడు అడుగుల నీరు ఉన్నా బ్రాంచ్ కాలువలకు నీరు వచ్చేది. ఇప్పుడు నాలుగు అడుగులు పైబడి నీరు వచ్చినా బ్రాంచి కాలువలకు నీరు రావటం లేదు. డెల్టా ఆధునికీకరణ పనులతో కాలువలను నాశనం చేశారు. రైతు పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియడం లేదు. కృత్తివెన్ను మండలంలో మూడు సంవత్సరాలుగా పంటలు లేక రైతులు అల్లాడిపోతున్నారు. ఇన్ని వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశామని ప్రకటిస్తున్నారు. కాలువకు మాత్రం నీరు రావటం లేదు. అధికారులు వచ్చి వెళ్లినా ఫలితం లేదు.

– పుప్పాల వెంకట సుబ్బారావు, రైతు నీలిపూడి

ఆధునికీకరణ అవరోధం కాదు

అన్ని కాలువల ద్వారా సాగునీటిని పుష్కలంగా అందించాలన్న ఆలోచనతోనే ప్రభుత్వం ఆధునికీకరణ పనులకు నిధులు మంజూరు చేసింది. ఈ పనుల అనంతరం సాగు నీరు అందటం లేదన్న ఆరోపణలు నిజం కాదు. కాలువల డిజైన్ ప్రకారమే మరమ్మతులు జరిగాయి. అక్కడక్కడ లాకులు ఏర్పాటు చేశాం. కచ్చితమయిన డిజైన్‌ల కారణంగా రైతులు అపోహ పండటంలో ఆశ్చర్యం లేదు. ఆధునికీకరణ పనుల్లో కాలువ కట్టలపై రోడ్డు పనులు ప్రతిపాదనలో ఉన్నాయి. సాతులూరు వద్ద 2 కిలోమీటర్ల రహదారి ఏర్పాటు జరిగింది. కాలువ కట్లపై ట్రాక్టర్లు నడవడంవల్ల పాడయ్యింది. కాలువల్లో అడుగు భాగాన లైనింగ్ ప్రతిపాదన రద్దయ్యింది. ఈ ప్రాంతంలో మట్టి లైనింగ్‌కు అనుకూలం కాదు. ప్రజలు పేర్కొన్నట్లు నీటి ఊట భూగర్భంలోనికి రాదు. ప్రతిపాదిత పనులు కొన్ని రద్దు చేసినప్పటికీ మిగులు నిధులతో అవసరమైన పనులు చేయిస్తున్నాం. కాలువ కట్టలపై మొక్కలు నాటే ప్రయత్నం త్వరలో ప్రారంభమవుతుంది.

– కొడాలి బాబు, నీటి పారుదల శాఖ డీఈ

దసరా మరింత వైభవంగా

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కువ మంది దర్శించుకునే సౌలభ్యం కలిగింది. తెప్పోత్సవాన్ని లేజర్‌షో మధ్యలో నుంచి వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ❖ ఆలయంపై ఇరుకిరుకుగా ఉన్న నిర్మాణాలన్నీ తొలగించడం వల్ల భక్తుల దర్శనం సులభతరమైంది. నాలుగు పవర్‌లిఫ్ట్‌లు దసరా నాటికి అందుబాటులోనికి వస్తాయి. వీటిలో ఒకటి ప్రత్యేకంగా వికలాంగులు, వయోపౌరుల కోసం కేటాయిస్తాం. ❖ ఆలయంలో నియామకాల విషయంలో ఇటీవల వచ్చిన అప్రతిష్ఠను తొలగించేందుకు మరింత పక్కాగా ప్రక్రియను నిర్వహిస్తున్నాం. తాత్కాలిక సిబ్బందిని తీసుకున్నా, గుత్తేదారులను ఎంపిక చేసినా.. అంతా పారదర్శకంగా ఉండేలా చూస్తున్నాం. ❖ శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడం వల్ల ఆలయానికి ఏటా ఖర్చయ్యే డబ్బులు ఆదా అయ్యే అవకాశం ఉన్నా.. ఒకేసారి భారం పడుతుంది. దానిని తట్టుకునే ఆర్థిక పుష్టి లేదు. ❖ భక్తుల నుంచి ఎక్కువగా విమర్శ వస్తున్న రూ.300 టిక్కెట్ల విషయంలో నిర్ణయం తీసుకోలేం. ప్రభుత్వ అనుమతితో ఇది జరగాల్సి ఉంది. దేవస్థానానికి అనుబంధంగా తాజాగా వచ్చిన 19 ఆలయాలతో కలిపి 30కు పైగా ఉపాలయాలు ఉన్నాయి. వాటన్నింటిలో దూప దీప నైవేద్యాలు, ఉత్సవాల నిర్వహణపై ప్రస్తుతం దృష్టిసారించాం.

తల్లీకొడుకుల దారుణ హత్య

తెంపల్లి(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : గన్నవరం మండలం తెంపల్లిలో బుధవారం రాత్రి తల్లీ కొడుకులు దారుణంగా హత్యకు గురయ్యారు. గ్రామంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు చూడటానికి ప్రజలంతా గుమిగూడారు. గుంపులో ఉన్న జొన్నలగడ్డ నాగలక్ష్మి(30), ఆమె కొడుకు ఆకాష్(7), అవినాష్(9)లపై ప్రత్యర్థులు దాడులు చేశారు. తీవ్రంగా గాయపడిన నాగలక్ష్మి, ఆకాష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన అవినాష్ చిన్నఆవుటపల్లిలోని పిన్నమనేని ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతున్నాడు. మృతుల కుటుంబానికీ వారి దాయాదులకు మధ్య ఆస్తి తగాదాలున్నాయని తెలుస్తోంది. గతంలో నాగలక్ష్మి వర్గం చేతులో ప్రత్యర్థి వర్గంలో ఒకరు మరణించారని సీఐ శ్రీధర్ తెలిపారు. బుధవారం రాత్రి హత్యలు జరిగిన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో హత్యలకు ప్రత్యక్షసాక్షులు లభించలేదు. ఊరేగింపులో దేవుని విగ్రహం.. మృతులకు సమీపంలోకి రావడం, గుంపులో రద్దీ పెరగడం, విద్యుత్ దీపాలు ఆరిపోవడం దాదాపు ఒకేసారి జరిగాయని ప్రాథమిక సమాచారం. చీకట్లోనే అరుపులు, ఆర్తనాదాలు వినిపించాయి. విద్యుత్ సరఫరా పునరుద్ధరించే సరికి తల్లీ కొడుకులు రక్తపు మడుగులో పడి చనిపోయి ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. వీటన్నిటిని బట్టి శత్రువులే పక్కా ప్రణాళికతో హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు.

అమరావతి సిగలో అత్యున్నత సంస్థ

(మొదటిపేజీ తరువాయి)

తొలి దశ సిద్ధం కానుంది. సభకు వైద్య, నర్సింగ్ విద్యార్థులు, నవులూరు, ఎర్రబాలెం, బేతపూడి గ్రామాలకు చెందిన రైతులు వచ్చారు. ఈ సందర్భంగా తొలుత సభా కార్యక్రమాలను దీపారాధన, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతంతో ప్రారంభమైంది. వేదికపై ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి, చంద్రబాబు, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, రాష్ట్ర మంత్రులు పుల్లారావు, కామినేని, తదితరుల సమక్షంలో ఆవిష్కరించారు. లండన్‌లో కింగ్స్ ఆసుపత్రి అందిస్తున్న సేవలు, అమరావతిలో ఏర్పాటు కానున్న సంస్థ కార్యకలాపాలపై రెండు లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఆఖరులో రాష్ట్ర ప్రభుత్వ అంతర్జాతీయ న్యూస్‌లెటర్‌ను చంద్రబాబు విడుదల చేసి అతిథులకు అందజేశారు. కార్యక్రమం ముగిసి వెళ్లే సమయంలో సభకు విచ్చేసిన వైద్య విద్యార్థినులతో కలసి సరదాగా సెల్ఫీలు దిగారు.

భూముల కేటాయింపుపై తొందర లేదు

అమరావతి నగరాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు వస్తున్నారని.. ఎవరికి పడితే వాళ్లకు విలువైన భూములు ఇవ్వడం లేదన్నారు. ప్రాజెక్టులను వాస్తవరూపంలోకి తెచ్చే సత్తా ఉన్న వారికే భూములు ఇస్తున్నట్లు వివరించారు. రైతులు ఎంతో త్యాగం చేసి ఎంతో సారవంతమైన భూములను ఇచ్చారని, వారి త్యాగాన్ని వృథా పోనీయని అన్నారు. రాజధానిలో ఇప్పటికే 14 అత్యుత్తమ వైద్య కళాశాలలు ఉన్నాయని, త్వరలో రానున్న వాటితో కలిపి 20 వరకు అవుతాయన్నారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో త్వరలో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రం రానుందని వివరించారు. అమరావతి చారిత్రక, వారసత్వ కేంద్రమని, ఈ నేలలోనే ఎంతో మహత్తు ఉందన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ఎక్కువ మంది విదేశాలలో స్థిరపడ్డారని అన్నారు. రాజధానిలో గలగల పారే నది మన చెంతనే ఉండడం అదృష్టమన్నారు. ఎస్‌ఆర్‌ఎం, విట్ వంటి విద్యా సంస్థలు వేగంగా ఏర్పాటు అవుతున్నాయని, కింగ్స్ ఆసుపత్రి కూడా ఇదే వేగంతో పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి రావాలని సీఎం ఆకాంక్షించారు. ప్రపంచంలోనే భారతదేశంలో యుక్తవయస్కులు ఎక్కువ మంది ఉన్నారని, ఇది మనకు ఎంతో అక్కరకు వస్తుందన్నారు. ఇక నుంచి భారత్ ఎక్కువ వేగంతో అభివృద్ధి చెందుతుందని, ఎవరూ ఆపలేరన్నారు. ఈ మార్పును మీరే గమనిస్తారని బ్రిటన్ ఎంపీ ఆండ్రూ మిచెల్‌ను ఉద్దేశించి అన్నారు. ఏడాదికి ఒకసారి భారత్‌కు రావాలని కోరారు.

చంద్రబాబు తపన అభినందనీయం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టజీవి అని, నిత్యశ్రామికుడని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ కొనియాడారు. వివిధ పనుల నిమిత్తం తనను ఢిల్లీలో చాలా సార్లు కలిశారని, తాను తొలిసారిగా అమరావతికి వచ్చానని అన్నారు. కొత్త రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు బాగున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు మార్గదర్శకత్వంలో తప్పకుండా పురోగమిస్తుందని ఆకాంక్షించారు.

ప్రజారోగ్యంపై అధిక శ్రద్ధ

రాష్ట్రంలో ప్రజారోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. ఈ రంగంలో పలు సంస్కరణలు తెచ్చామని, ఇది దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మంగళవారం వినుకొండ వద్ద బోరు బావిలో పడిన చిన్నారిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడంతోనే ప్రాణాలతో బయటకు రాగలిగాడన్నారు. వైద్య విద్యలో త్వరలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని, ప్రతిభ గల విద్యార్థులకే అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. దీని కోసం త్వరలో పరీక్షలలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు తీసుకొచ్చే ఆలోచన ఉందన్నారు. భారత్‌లో ఏర్పాటు కానున్న కింగ్స్ ఆసుపత్రుల జాబితాలో అమరావతి లేదని, సీఎం పట్టుదలతో కృషి చేసి ఇక్కడికి వచ్చేలా చూడడంతో పాటు దేశంలోని 11 ఆసుపత్రుల నెట్‌వర్క్‌కు ఇక్కడే ప్రధాన కార్యాలయం రావడంలోనూ కృతకృత్యులయ్యారన్నారు.

నవులూరు రైతుల కృతజ్ఞత

అమరావతి ప్రాంతంలోని నవులూరులో రానున్న కింగ్స్ ఆసుపత్రికి భూములిచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ భూములలో ప్రపంచ స్థాయి సంస్థ రావడం ఆనందంగా ఉందన్నారు. దీని సాకారానికి తీవ్రంగా శ్రమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు భారీ గజమాలలను తీసుకొచ్చారు. సీఎంకు అందజేశారు. రైతులను ఆప్యాయంగా పలకరించారు. వారి త్యాగాన్ని ఆయన ప్రస్తుతించారు. సభలోనూ వారికి ప్రత్యేకంగా కుర్చీలు వేసి గౌరవించారు.

ఆక్వా అనుమతులకు జోన్లుగా భూముల విభజన



ఆక్వా రంగ అనుమతుల జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఆక్వా రంగ అనుమతుల కోసం భూములను నాలుగు జోన్లుగా విభజించాలని సంబంధిత అధికారులను కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. భూసారాన్ని ఆధారం చేసుకుని వ్యవసాయానికి పనికి రాని భూములు, పల్లపు, చౌడు, ఉప్పు నీటి భూములుగా మొత్తం నాలుగు జోన్లుగా గుర్తించి నివేదించాలని సూచించారు. ఉప్పునీటి, మంచినీటి ఆక్వా సాగుతో పాటు, పంటలు పండే వ్యవసాయ భూముల వివరాలను నివేదించాలన్నారు. చేపల, రొయ్యల సాగులో నిషేధిత మందుల వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి అనుకూలమైన ఉత్పత్తులను సాధించేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో ఆక్వా జోన్లు, నిషేధిత మందులు, అనుమతుల పెండింగు తదితరాలపై బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టరు మాట్లాడారు. జిల్లా నుంచి రెండేళ్ల కాలంలో రూ.11 వేల కోట్ల ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసి స్థూల జాతీయోత్పత్తిలో 18 శాతానికి పైగా వృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. ఏటా ఆక్వా రంగంలో 20 శాతం స్థిరమైన వృద్ధిని సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. జోన్ల నివేదిక ఆధారంగా వెంటనే ఆక్వా రంగ అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆక్వా రంగ ప్రాంతాల్లో విద్యుత్తు, రహదార్లు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. చేపల, రొయ్యల సాగులో ప్రమాణాలకు మించి యాంటీ బయాటిక్స్ మందులను వినియోగించడం వల్ల అంతర్జాతీయ ఎగుమతుల్లో ఉత్పత్తులను నిరాకరించే ప్రమాదం ఉందన్నారు. ఈ క్రమంలో నిషేధిత మందుల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యతను నిర్ధరించే ప్రయోగశాలలను మరిన్ని పెంచాలన్నారు. సూక్ష్మ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను గుర్తించే పరికరాలను అందుబాటులో ఉంచాలని కలెక్టరు సూచించారు. జేసీ గంధం చంద్రుడు మాట్లాడుతూ ఆక్వా రంగంలో జిల్లా గణనీయమైన ప్రగతి సాధిస్తున్న క్రమంలో మంచి ప్రమాణాలు కలిగిన ఉత్పత్తుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.వేణుగోపాలరెడ్డి, మత్స్య శాఖ జేడీ యాకూబ్ బాషా, డీడీ శ్రీహరి, ఏడీ సురేష్, రాష్ట్ర మత్స్య శాఖ సలహాదారు ఎం.సీతారామరాజు, ఆక్వా రైతు సత్యనారాయణ, పర్యావరణ వేత్త జి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు



నెమలిలో రుక్మిణీసత్యభామా సమేత వేణుగోపాలస్వామి శాంతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో నాలుగు రోజులపాటు వైభవంగా నిర్వహించిన పవిత్రోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఆలయ ప్రధానార్చకులు టి.గోపాలాచార్యుల ఆధ్వర్యంలోని రుత్విక బృందం ఉదయం స్వామివారికి విష్వక్సేన పూజ, త్రేతాగ్ని ఆరాధన, ప్రధాన హోమం పూర్ణాహుతి సమర్పించారు. యాగశాలలో రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామికి శాంతి కల్యాణం నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్ నుంచి పవిత్రాల విసర్జన, యజమానులకు పవిత్రాలను బహూకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వడ్లమూడి రాజశేఖర్, ఆలయ ఈవో వై.శివరామయ్య, పాలక వర్గ సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ఈ నెల 18న ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారికి మహిళలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తారు.

శ్రీవారికి 10 టన్నుల కూరగాయల వితరణ



జెండా ఊపి కూరగాయల లారీని ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

పటమట, న్యూస్‌టుడే: ఉయ్యూరు శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థ 1988 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి పది టన్నుల కూరగాయలను వితరణ చేశారు. విజయవాడ ఎ-కన్వెన్షన్ సెంటర్‌లో మండవ కుటుంబరావు ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ కార్యక్రమం జరిగింది. పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూర్వ విద్యార్థులు కూరగాయల లారీకి జెండా ఊపి తిరుమలకు పంపించారు. పూర్వ విద్యార్థులు మండవ సాయి, డాక్టర్ లలిత, మండవ మురళీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని ఇటీవల నిర్వహించుకున్నామని, వివిధ ప్రాంతాల్లో, పలు వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా హాజరయ్యారని అన్నారు. ఈ సమావేశంలో సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేయాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. దీనిలో భాగంగా తిరుమల నిత్యాన్న పథకానికి 10 టన్నుల కూరగాయలను పంపిస్తున్నామన్నారు. హిందీ ఉపాధ్యాయులు అలీకు రూ.2 లక్షల సహాయం అందజేయడంతో పాటు ఉయ్యూరులోని శిరీష రీహాబిలిటేషన్ సెంటర్‌కు రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. కార్యక్రమంలో మండవ కుటుంబరావు, పూర్వ విద్యార్థులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, లక్ష్మీకంఠ, పీవీఆర్‌కే ప్రసాద్, లక్ష్మీ, రమాకాంత, శ్రీనాథ్, రేణుక ప్రసాద్, శ్రీనివాస్, కిరణ్, భాస్కర్, వినోద్, కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

పటమట, న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ ప్రధాన పరీక్షలు ఈనెల 17 నుంచి 28వ తేదీ వరకు నగరంలో నాలుగు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సూర్యారావుపేట, మాచవరం, పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్‌ను విధిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా 144 సెక్షన్ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేక అంతకుమించి ఎక్కువ మంది జనం గుమ్మికూడరాదని, కర్రలు, ఆయుధాలు, రాళ్లు వంటి వాటిని పట్టుకొని తిరగకూడదని, పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి నెట్ సెంటర్లు కానీ జిరాక్స్ సెంటర్లు కానీ తెరిచి ఉంచకూడదని తెలిపారు.

జిమ్నాస్టిక్స్‌లో జిల్లాకు పతకాల పంట



పతకాలు సాధించిన క్రీడాకారులతో జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏవీ రాజు, ఎస్‌కేఎల్‌పీ శాస్త్రి, కోచ్, మేనేజర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కాకినాడలో ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించిన తొలి రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పలువురు జిమ్నాస్ట్‌లు పతకాలు కైవసం చేసుకున్నారని జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం కార్యదర్శి ఎస్‌కేఎల్‌పీ శాస్త్రి తెలిపారు. అండర్-10 బాలికల విభాగంలో ఎస్.ఐశ్వర్య, ఎస్.కీర్తన, కె.సూర్యకళ, కె.సరయు, సీహెచ్ ఆశ్రితలతో కూడిన జట్టు టీమ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. అదే విధంగా వ్యక్తిగత విభాగంలో ఎస్.ఐశ్వర్య ఫ్లోర్ ఎక్సర్‌సైజ్, బ్యాలెన్సింగ్ బీమ్, ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి, ఎస్.కీర్తన ఫ్లోర్ ఎక్సర్‌సైజులో రజతం, బ్యాలెన్సింగ్ బీమ్‌లో కాంస్యం, ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. అండర్-10 బాలుర వ్యక్తిగత విభాగంలో డి.అరవింద్ దత్తా టేబుల్ వాల్ట్‌లో కాంస్యం, సీనియర్ బాలికల వ్యక్తిగత విభాగంలో ఎస్‌కేయాసిన్ టేబుల్ వాల్ట్‌లో పసిడి, ఫ్లోర్ ఎక్సర్‌సైజులో రజతం, బ్యాలెన్సింగ్ బీమ్‌లో కాంస్యం, ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాలు సొంతం చేసుకోగా.. కె.లతాశర్వాణి అన్‌ఈవెన్ బార్స్‌లో పసిడి పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను, కోచ్ పి.అంజనాదేవిని జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం అధ్యక్షుడు ఏవీరాజు, ఇతర కార్యవర్గ సభ్యులు అభినందించారని ఆయన తెలిపారు.

నేటి నుంచి ఎల్ఐసీ జోనల్ స్థాయి క్రీడా పోటీలు



క్రీడా పోటీల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న అధికారులు డీఆర్‌డీఎం శివరాం, తారకరామారాం, బీఎస్ చక్రవర్తి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17 నుంచి రెండు రోజుల పాటు దక్షిణ మధ్య భారత జోనల్ స్థాయి బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహిస్తామని జాతీయ జీవిత బీమా సంస్థ మార్కెటింగ్ మేనేజర్ డీఆర్‌డీఎం శివరాం తెలిపారు. బుధవారం నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవ ఎల్ఐసీ 61వ సంవత్సరంలో మరింత వృద్ధిలో ఉందన్నారు. పట్టాదారులకు నిరంతరం మెరుగైన సేవలను అందిస్తూనే ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడానికి ఏటా బ్రాంచి స్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తుందన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది దక్షిణ మధ్య భారత పోటీలను జాతీయ సంస్థ మచిలీపట్నం డివిజన్‌కు కేటాయించిందన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని 17 ఎల్ఐసీ డివిజన్ స్థాయి నుంచి 66 మంది క్రీడాకారులు తలపడతారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు అఖిల భారత స్థాయి ఎల్ఐసీ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈనెల 17వ తేదీ ఉదయం జరిగే ప్రారంభ సభకు రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నల్లపరాజు బంగార్రాజు, శాప్ అధికారి పి.రామకృష్ణ, సౌత్ సెంట్రల్ జోన్ రీజనల్ మేనేజర్ కేవీపీవీ నరసింహం అతిథులుగా హాజరవుతారన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న పీ అండ్ ఐఆర్ మేనేజర్ ఎన్.తారకరామ్, సేల్స్ మేనేజర్ బీఎస్ చక్రవర్తిలతో కలిసి ఆయన పోటీల బ్రోచర్‌ను విడుదల చేశారు.



మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్-రతీమన్మథులు **రేవతి**-గౌతమ్‌నంద **మినీరేవతి**- నిన్నుకోరి **శ్రీవినాయక్**- జయ జానకి నాయక **సిరికృష్ణ**- లై **సిరివెంకట్**-ఫిదా **వెంకటేశ్వర**- నేనేరాజు నేనేమంత్రి **రాంశాంతి**- నక్షత్రం **రామరాజు**-టాయ్‌లెట్ **బృందావన్**- దువ్వాడ జగన్నాథమ్

104 సమాచారం

సుల్తానగరం(గొడుగుపేట), న్యూస్‌టుడే: మండలంలోని సుల్తానగరం, ఎన్.గొల్లపాలెం, సీతారామపురం గ్రామాల్లో గురువారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్యసేవలు అందిస్తారు. ఆయా గ్రామాలకు చెందిన రోగులు వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

నియోజకవర్గంలో నేడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెదపట్నం గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి 1గంట వరకు. కానూరు గ్రామంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

☛ పట్టణంలోని జిల్లా కోర్టు సాయిబాబా ఆలయంతో పాటు పలు సాయి దేవాలయాల్లో భక్తులు ఉదయం నుంచి పూజలు నిర్వహిస్తారు. గుప్తాసెంటరులో అన్నదానం నిర్వహిస్తారు.

☛ స్మార్ట్‌విలేజ్‌లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పర్యటిస్తారు.

పల్లె కబుర్లు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామంలో రోడ్డు పక్కల ఉన్న తుమ్మచెట్లను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

☛ సుల్తానగరం గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకులు స్పందించి డ్రెయినేజీల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చిలకలపూడి, న్యూ స్‌టుడే: రోడ్డు విస్తరణలో భాగంగా బుధవారం మేకవానిపాలెం గ్రామ పంచాయతీ రోడ్డుకిరువైపులా ఉన్న చెట్లను పొక్లెయిన్ సాయంతో తొలగించారు.

☛ పల్లెతాళ్లపాలెం గ్రామంలో నీరు మురికిగా వస్తుండడం వల్ల గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

ధరవరలు

రైతుబజారు కూరగాయల ధరలు(నిన్నటివి) కిలో రూపాయల్లో వంగ 26, బెండ 16, దొండ 14, టమాట 39, సొర 07, 06, దోస 14, బంగాళదుంప14, పచ్చిమిర్చి 18, బీర 12, బీట్‌రూట్ 22, బీన్స్ 56, అలసందలు 20, చిలకడదుంప 26, క్యాబేజీ 18, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 14, కంద 24, కీరదోస 20, క్యాప్సికం 46, ఉల్లిపాయలు 22, క్యారెట్ 50, కొత్తిమీర 10, 05, గోరుచిక్కుడు 18 గురువారం ఉదయం 7గంటలవరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలి చక్రవర్తి ల్యాండ్‌ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.

అవీ..ఇవీ

సేవా భావం అవసరం

భాస్కరపురం : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని భాజాపా నాయకుడు చిలంకుర్తి పృధ్వీప్రసన్న అన్నారు. పట్టణానికి చెందిన శీతల దినేష్ (సాఫ్ట్‌వేర్ ఇంజినీర్) జయంతి సందర్భంగా దినేష్ మేనమామా పుప్పాల రాంబాబు,న్యాయవాది ప్రభుత్వ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కాగిత జవహర్, తెదేపా నాయకుడు అసీంబేగ్,ఆర్‌టీసీ నాయకులు ఈశ్వరరావు, పుప్పాల వేణుగోపాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రేపు క్విజ్ పోటీలు

భాస్కరపురం : భావతరంగిణి సాంస్కృతిక సమాచార మాస పత్రిక 19వ వార్షికోత్సవం సందర్భంగా రేపు క్విజ్ పోటీలు నిర్వహించనున్నారు. ఇంటర్,డిగ్రీ,పీజీ విద్యార్థులకు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ప్రతి కళాశాల నుంచి ఆసక్తి గల ఇద్దరు విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు. క్విజ్ వేదిక శ్రీమహతి లలిత కళా వేదికలో ఈ పోటీలు జరుగుతాయన్నారు.

ఆలోచింపజేసేలా.. ఆచరించేలా..



చెట్ల ఆవశ్యకతను గుర్తుచేసేలా..



పరిసరాల రక్షణ బాధ్యతను గుర్తుచేస్తూ..



ఆరోగ్యమే మహాభాగ్యమని చాటిచెప్పేలా..



నీటికుంటతో చింత ఉండదని వివరించేలా..

బాధ్యతను గుర్తుచేస్తున్న నినాదాలు

న్యూస్‌టుడే-పోర్టురోడ్డు

ప్రతి వ్యక్తికి వ్యక్తిగత, సామాజిక బాధ్యత అనేది అత్యంత కీలకం. సామాజిక బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలంటే ముందుగా వ్యక్తిగత బాధ్యతను నిర్వర్తించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. దీన్ని గుర్తించిన పురపాలక సంఘ అధికారులు ఓ చక్కని ఆలోచన చేశారు. మచిలీపట్నంలోని డివైడర్‌ను ఆధునికీకరించి డివైడర్ మధ్యలో పచ్చదనం పరిఢవిల్లేలా మొక్కలను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల మరో ఆలోచనకు శ్రీకారం చుట్టారు పురపాలనాధికారులు. ప్రతి వ్యక్తికి వారివారి బాధ్యతలను గుర్తుచేసూ సమాజాభివృద్ధికి తోడ్పడే విధంగా వివిధ సూక్తులను ఇనుపబోర్డులపై రాసి వాటిని డివైడర్‌కు ఇరువైపులా వేలాడదీశారు. పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు, నీటి వృథాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రతి నీటి బిందువు ఆత్మబంధువు, వన క్షేమం-మనక్షేమం, కాలుష్యాన్ని నివారించు-భావితరాన్ని బతికించు, ఇంటింటా చెట్టు-ఊరూరా వనం, వర్షపు నీటి కుంట-ఇక ఉండదు నీటికై చింత వంటి నినాదాలతో కూడిన బోర్డులను ఏర్పాటుచేశారు. దీంతో రహదారిపై వెళ్తున్న వారంతా ఓసారి ఆగి ఆ బోర్డులను చూసి వెళుతున్నారు. ముఖ్యంగా పురపాలక సంఘ అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థులను కచ్చితంగా ఆలోచింపజేస్తుందని నమ్ముతున్నారు. కేవలం విద్యార్థులు మాత్రమే కాకుండా పట్టణ ప్రజలందరూ వాటిని నినాదాలగానే చూడకుండా వాటిలో కనీసం కొన్నింటినైనా ఆచరిస్తే తప్పకుండా పట్టణం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందనేది వాస్తవం.

బీసీల సంక్షేమానికి కృషి



బీసీ సంక్షేమశాఖ మంజూరు చేసిన యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. పట్టణానికి చెందిన నాగరాజుకు బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్‌ను వారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా వికలాంగుల కోటాలో నాగరాజుకు మంజూరైన నెట్ సెంటరు, జిరాక్స్ సెంటరు ద్వారా అతనికి జీవనోపాధి దక్కుతుందన్నారు. నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశంతోనే ఆయా కార్పొరేషన్ల ద్వారా వివిధ పథకాలను మంజూరు చేస్తున్నారన్నారు. వాటిని దుర్వినియోగం చేసుకోకుండా అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఆయా వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్‌తో పాటు పలువురు తెదేపా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో నిర్మలా విద్యార్థుల ప్రతిభ



రజత పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ బిందు, కోచ్ వెంకటేశ్వరరావు

పోర్టురోడ్డు: ఇటీవల నిర్వహించిన 16వ ఆలిండియా మవాతిక కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక నిర్మలా పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. కె.మణికంఠ, కె.శ్రావణ్‌లు కటా అంశంలో వేర్వేరు విభాగాల్లో రజతపతకాలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ బిందు అబ్రహాం, కోచ్ వెంకటేశ్వరరావులు విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.

‘జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం’

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని పలువురు వైసీపీ మహిళా నాయకురాళ్లు స్పష్టం చేశారు. ఇటీవల తెదేపా మహిళలు జగన్, రోజాలపై విమర్శలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం వైకాపా కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు తాడిబోయిన విజయలక్ష్మి మాట్లాడుతూ తెదేపా మహిళా నాయకురాళ్లు తమ స్థాయి మరచి జగన్, రోజాలపై బురదజల్లాలని చూడటం సరికాదన్నారు. నంద్యాల ఉప ఎన్నికలను ఇరు పార్టీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు అనేవి సర్వసాధారణమని పేర్కొంటూ కేవలం ఒకరు ఇద్దరిపై కావాలనే అధికారపక్షానికి చెందిన మహిళలు విమర్శలు చేస్తుండటం నైతికత కాదన్నారు. పాలపద్మ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తమ వ్యాపారాల కోసమని బెంగుళూరులో నివాసం ఉంటే ఇతరత్రా కారణాలను దానికి జోడించి నిందలు మోపడం ఎంత వరకు న్యాయమంటూ ప్రశ్నించారు. కౌన్సిలర్లు ధనికొండ నాగమల్లేశ్వరి, మట్టా తులసి మాట్లాడుతూ రోజాను బందరు రానివ్వం పురవీధుల్లో తిరగనివ్వం అంటూ హెచ్చరికలు జారీ చేసిన తెదేపా మహిళలకు తాము సవాలు చేస్తున్నామని ఎమ్మెల్యే రోజా బందరులో పర్యటించేలా చేస్తామని ఉద్ఘాటించారు.



మాట్లాడుతున్న వైకాపా మహిళా ప్రతినిధులు

ఆకాశం వైపు.. రైతన్న చూపు



నీరు లేకఎండిపోయిన పొలం..

వారం క్రితం వరకు కాలువల్లో నీరు గలగల పారింది..రైతుల్లో సాగుపై ఆశలు రేకెత్తించింది. తీరా నాట్లు పడ్డాక.. నీటి సరఫరా తగ్గిపోయింది. కాలువల ద్వారా నీరు రాకపోవటంతో వరుణదేవుడు ఎప్పుడు కరుణిస్తాడా అని రైతు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నాడు. కాలువల ద్వారా నీరు సరిగా సరఫరా చేయడంలో జలవనరులశాఖ విఫలమవడంతో ఈ దుస్థితి నెలకొందని రైతులు ఆరోపిస్తున్నారు.

చిత్రాలు: ఈనాడు, మచిలీపట్నం

బొమ్మ పలుకు



మచిలీపట్నం మండలం హుస్సేనిపాలెంలో వెదజల్లిన పొలంలో నీరు లేక ఎండిపోవటంతో పశువుకు గ్రాసంగా మారింది

మచిలీపట్నం

విద్యార్థినికి అభినందనలు

పోర్టురోడ్డు: కృష్ణావి శ్వవిద్యాలయ పరిధిలో జరిగిన డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక హిందూ కళాశాల విద్యార్థిని ప్రతిభ చాటుకుంది. జంతుశాస్త్రం సబ్జెక్టులో తిరుమలశెట్టి దివ్యశ్రీ 75 మార్కులకు గాను 74 మార్కులు సాధించింది. ఈ సందర్భగా ప్రిన్సిపల్ ఉషారాణి, అధ్యాపకులు గుణబాబు, కుమారి, రమ్యజగన్, అధ్యాపకేతర సిబ్బంది రవిశంకర్‌లు దివ్యశ్రీని బుధవారం కళాశాలలో అభినందించారు.



చట్టం ముందు అందరూ సమానమే

గొడుగుపేట,న్యూస్‌టుడే: చట్టానికి ధనిక, పేద, వర్గ భేదాలు ఏమీ ఉండవని, అందరూ సమానమేనని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పీఆర్ రాజీవ్ అన్నారు. పట్టణంలోని నారాయణ కళాశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులు అవుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని తెలిపారు. 18 ఏళ్లు నిండకుండా వాహనాన్ని నడపకూడదని, 16 సంవత్సరాలు నిండితే గేర్లులేని వాహనం, 18 సంవత్సరాలు నిండిన వారికి గేర్ల వాహనాన్ని నడపడానికి లైసెన్సు ఇస్తారని శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ పుండరీకాక్షుడు అన్నారు. విద్యాహక్కుచట్టంతోపాటు పలు చట్టాల గురించి ఆయన తెలియజేశారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కోగంటి సాయిమోహనరావు, న్యాయవాది చీలి ముసలయ్యలు వివిధ చట్టాల గురించి వివరించారు. ప్రిన్సిపల్ మురళి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




సదస్సులో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీఆర్ రాజీవ్

తల్లిదండ్రులను చూడటం పిల్లల బాధ్యత: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూడటం పిల్లల బాధ్యత అని అదనపు జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌కె ఇబ్రహీం షరీఫ్ అన్నారు. పట్టణంలోని శారదానగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని పలు చట్టాల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యానేరమని అన్నారు. వృద్ధుల సంరక్షణకోసం అనేక చట్టాలు ఉన్నాయని, వృద్ధులకు న్యాయ సేవాధికార సంస్థ ఉచితన్యాయసహాయం అందిస్తున్నందున వినియోగించుకోవాలని కోరారు. వృద్ధులకు తమ పిల్లలనుంచి మనోవర్తి పొందే హక్కును చట్టం కల్పిస్తుందని చెప్పారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కోగంటి సాయిమోహనరావు వినియోగదారుల చట్టం, న్యాయవాది చీలి ముసలయ్య మనోవర్తిచట్టం గురించి వివరించారు. కౌన్సిలర్ సనకా ధనలక్ష్మి, సనకా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దళిత జేఏసీ నాయకులు

'దళితులను కించపరచడం తగదు'

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డి మాట్లాడడం అత్యంత గర్హనీయమని దళిత జేఏసీ నాయకులు మండిపడ్డారు. రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి ఇటీవల దళితులను కించపరచే విధంగా మాట్లాడినందుకు బుధవారం దళిత జేఏసీ ఆధ్వర్యంలో లక్ష్మీటాకీసు సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దళిత జేఏసీ నాయకులు కొడమంచిలి చంద్రశేఖర్, మారుమూడి విక్టర్‌ప్రసాద్‌లు మాట్లాడుతూ దళితులను తక్కువ చేసి మాట్లాడటం విచారకరమన్నారు. శీనయ్య, సుజయోప్రాణ్‌లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దళితుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం సరికాదని విమర్శించారు. కార్యక్రమంలో జె.ఆనంద్‌బాబు, ఎన్.శామ్యూల్, బి.రవి, బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

జీడీఎస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

భాస్కరపురం: కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు బుధవారం నుంచి మచిలీపట్నం డివిజన్‌లోని జీడీఎస్ ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొననున్నారు.. కేంద్రం ఆమోదం పొందేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని డివిజనల్ కార్యదర్శి కా.డి.ప్రకాష్, అధ్యక్షుడు కా.వి.వినోద్‌రావులు తెలిపారు. నిరసనలో భాగంగా బుధవారం మచిలీపట్నం,అవనిగడ్డ హెడ్ పోస్టాఫీసుల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నుంచి జీడీఎస్ కార్మికులు సమ్మెలో పాల్గొంటారని, సమస్యలకు పరిష్కారం సాధించేవరకు కొనసాగుతుందని సమ్మెను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

ప్రతి అర్జీని పరిష్కరిస్తాం

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా ప్రజలు అందించిన ప్రతి అర్జీని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దారు నారదముని అన్నారు. మండల పరిధిలోని ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామంలో మీ ఇంటికీ మీ భూమి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ రైతుల సేవలో రెవెన్యూశాఖ నినాదంలో చేపట్టిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా తామంతా కృషి చేస్తామన్నారు. అడంగళ్‌లో తప్పిదాలు, పాస్‌పుస్తకాల్లో పేర్ల మార్పు, దస్తావేజుల్లో తప్పులు సరిచేయడం వంటి భూ సమస్యలన్నింటినీ సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని చెప్పారు. గతంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార విషయంలో తామంతా ప్రత్యేక చొరవ చూపించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులంతా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో భాగంగా రైతుల నుంచి 114 అర్జీలను స్వీకరించారు. అనంతరం రైతులకు 1బి పత్రాలను అందజేశారు. సర్పంచులు మట్టా నాంచారయ్య, మట్టా వెంకటదాసు, ఎంపీటీసీ సభ్యుడు కొల్లూరి సురేష్‌తో పాటు ఏఆర్ఐ అనూరాధ, ఆయా గ్రామాల వీఆర్వోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రైతులకు 1బి పత్రాన్ని అందజేస్తున్న తహసీల్దారు తదితరులు

లిటిల్‌ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

పోర్టురోడ్డు: శ్రీకృష్ణజన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన శ్లోకాలు, వేషధారణ పోటీల్లో లిటిల్‌ఫ్లవర్ విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. లహరి గాయత్రి, సౌమ్య, యశశ్రీలు శ్లోకాల్లో మొదటి మూడు స్థానాలను గెలవగా, రామ్‌చరణ్, భాగ్యలక్ష్మీలు వేషధారణ పోటీల్లో బహుమతులు గెలిచినట్లు పాఠశాల బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. కరస్పాండెంట్ నవీన్‌కృష్ణ తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.



బహుమతులు సాధించిన విద్యార్థులు

పేదల నాయకుడు గౌతు లచ్చన్న

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: పేదల పక్షాన పలు పోరాటాల్లో నాయకత్వం వహించి పేదల కోసం బతికిన గొప్ప నాయకుడు సర్దార్ గౌతులచ్చన్న అని మున్సిపల్ మాజీ ఛైర్మన్ షేక్ సిలార్‌దాదా అన్నారు. బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో గౌతులచ్చన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు షేక్ అచ్చాభా మాట్లాడుతూ గౌతు లచ్చన్న వంటి నాయకుల నుండి ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నవారంతా విలువలను నేర్చుకోవాలని అన్నారు. మాదివాడ రాము, మోకా భాస్కరరావులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శీలం బాబ్జీ, జోగి చిరంజీవి తదితరులు గౌతు లచ్చన్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మీర్‌అస్గర్ అలీ, లంకా సూరిబాబు, ధనికొండ నాగమల్లేశ్వరి, మట్టా తులసి, చిటికిన నాగేశ్వరరావు, వేముల గాంధీ తదితరులు పాల్గొన్నారు.



గౌతులచ్చన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

భాస్కరపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని సుకర్లాబాదా,ఇంగ్లీష్‌పాలెం,భాస్కరపురం ప్రాంతాల్లో గురువారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ శ్రీనివాసబాబు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు ఉపకేంద్రం మరమ్మతుల కారణంగా ఉదయం 6.00 నుంచి 9.00 గంటల వరకు విద్యుత్తుసరఫరాలో అంతరాయ ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటాలి

చిట్టిపాలెం (గొడుగుపేట): ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటాలని స్థానిక జడ్పీ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని సుధారాణి అన్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాలమేరకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా ఉపాధ్యక్షులు వూటుకూరి సుబ్బారావు, పీఈటీ రజని, వరలక్ష్మి, సుశీల, ఉషారాణి, విద్యార్థులు కలిసి గ్రామంలో మొక్కలు నాటారు.



మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు

మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలి

గొడుగుపేట,న్యూస్‌టుడే: చదువుకు సాయమందించడం ప్రశంసనీయమని మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. పట్టణంలోని దేవునిచెరువు పురపాలక ప్రాథమిక పాఠశాలలో వాసవీసేవాక్లబ్ అధ్యక్షుడు యండూరి సురేష్ ఆధ్వర్యంలో వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సురేష్ విద్యార్థులకు దుస్తులు, విద్యాసామగ్రిని అందించగా ఛైర్మన్ వాటిని పంపిణీ చేసి దాతను అభినందించి మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కౌన్సిలర్ బత్తినదాసు, సాతులూరి నాంచారయ్య, పొట్టా నందనరావు, సన్నిధి నాగసాయిశ్రీనివాస్, వేముల శ్రీను, పద్మనాభుని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి విగ్రహ ప్రతిష్ఠ: పట్టణంలోని శివగంగ ప్రాంతంలోని ఆలయంలో చేపట్టిన విజయ గణపతిస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాదు, సనకా నాగులు పలువురు ప్రముఖులు పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధనలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



విద్యార్థులతో దాత సురేష్, ఛైర్మన్ తదితరులు

సమగ్ర కలుపు యాజమాన్యం అవసరం

అరిశేపల్లి(గొడుగుపేట): రైతులు తమ పొలాల్లో సమగ్ర కలుపుయాజమాన్యం చేపట్టాలని విజయవాడ రైతుశిక్షణా కేంద్రం అధికారి కవిత అన్నారు. గ్రామంలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి కలుపు నివారణలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సేద్యపు పద్ధతులు, జీవ నియంత్రణ, రసాయన పద్ధతుల ద్వారా కలుపును నివారించుకోవచ్చని అన్నారు. సర్పంచి నరిశెట్టి నాగసునీత, రత్తయ్య, ఏవో గీతాదేవి, పలువురు రైతులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Prime Auto ★ Used Cars Show Room Dr. NTR Health University Road, NH5, Ramavarappadu Ring, Vijayawada. ✆ 95501 22233, 0866 - 2452227/8.

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

చేపల మేతల కొరకు డీలర్స్ కావలెను. DOB స్లపయర్స్‌కు సువర్ణ అవకాశం. 20% తో DOB కి ఆల్టర్నేట్ (20% అధికమైన) ప్రొడక్ట్ కొరకు. ✆ 70936 73914, 73964 44432.

BUSINESS OFFER

Data Entry new Project available with High Payout & Long Term Contract Min 5- Systems & Office setup Mandatory ✆ 9849978524.

Best Investment Plan More Security and More Profit Clear details, Patamata, VJA ✆ 92950 56143, 92950 57143.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥పై॥, ✆ 97054 98444.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ & మూతలు తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరకు కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 98483 43452.

EDUCATION

అతి తక్కువ ఫీజుతో 10th, ఇంటర్, డిగ్రీ, PG, సింగిల్ సిట్టింగ్, B.Tech, M.Tech, M.Phil, PHD, Eligible for All Govt Jobs. న్యూలైఫ్ ఇనిస్టిట్యూట్ 4/7 బ్రాడీపేట గుంటూరు. అడ్మిషన్ గైడెన్స్ ✆ 92480 10203

ప్రభాస్ కాలేజ్ VJA: Distanceలో BA, B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్ Dec-17. ✆ 2532525, 94418 02525.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

DISTANCE EDUCATION

ఆంధ్రా యూనివర్సిటీ (స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్) BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఎగ్జామ్స్ - 2017. శ్రీ సుగుణ అకాడమీ, లబ్బీపేట, VJA. ✆ (0866) 2491722, 92464 73036, కలిదిండి, కృష్ణాజిల్లా. ✆ (08677) 23036.

FINANCIAL SERVICES

INSURANCE

LIC Jeevan Akshay Plan Closing Very Shortly, So, Deposit for Higher Rate of Interest for Life Time Guaranteed Scheem, T.Y.Gupta. ✆ 98855 81774.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ సాయి జ్యోతిష్యాలయం జ్యోతిష్యం అంటే కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేదికాదు. పుట్టుకతో వచ్చిన హస్త నుదుటిరేఖలు (తలరాతలు) బట్టిచెప్పేదే జ్యోతిష్యం. స్త్రీ/పురుష సంప్ర: 87905 74488.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

PAYING GUEST ACCOMN.

GUEST HOUSE

T-Emperor Service Apts A/C Vididhi House for 100 Pax ★ Guest House ★ individual Rooms ★ Banquet Hall 150 Pax Siddartha Nagar ✆ 99518 49755.

REAL ESTATE

FLAT FOR SALE

35 లక్షలకే విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. NTR హౌసింగ్ సంప్ర: 92464 82022, 94401 20033, 73372 43565.

VJA అశోక్‌నగర్ టైమ్‌హాస్పిటల్ దగ్గర E/F 3BHK ఫ్లాట్ & గన్నవరం To బీబీగూడెం రోడ్ దగ్గర 300గ॥ స్థలం అమ్మకం / అద్దెకు కలవు. ✆ 99599 28617.

పోరంకి బందరురోడ్డుకి దగ్గరగా SGR టవర్స్ నందు 38 ల॥ నుండి 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. ✆ 92489 31111.

1 BHK Flat, 450 SFT ఎ @ రైల్వేస్టేషన్‌కు 1.5 KM దూరంలో, అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. Contact: Dr.Racky: 9885335459

HOUSE FOR SALE

2 BR ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో ఆక్యుపేషన్‌కు అనువుగా అమ్మకానికి కలవు & ఇండిపెండెంట్ డూప్లెక్స్ హౌస్, 184 చ॥గ॥, 3400 చ॥అ॥లలో కొత్తగా నిర్మించి 2 కార్ల పార్కింగ్‌తో కానూరులో అమ్మకానికి కలవు. ✆ 98665 75257.

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

LAND FOR SALE

రామవరప్పాడు బైపాస్ ఆంధ్రజ్యోతి ఆఫీస్- ముస్తాబాద్‌కి మధ్యలో 1/2 ఎకరం పొలం అమ్మకం. ✆ 94418 26716.

PLOT FOR SALE

హనుమాన్‌జంక్షన్ వేలేరు ఆదిత్య గ్రూప్ ఆఫ్ వెంచర్‌లో 167 గ॥ రెండు ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 73063 15051.

కృష్ణాజిల్లా, అమరావతికి దగ్గర, కంచికచర్ల సమీపములో చ.గ. 2000/- రూ. నుండి పూర్తి డవలప్‌మెంట్స్ ప్లాట్లు అమ్మకం. స్పాట్ Reg. ✆ 81431 13399.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 96031 45395.

4 **లక్షలతో** ప్లాటు కొనండి. నెలకి రూ. 1000/- అద్దె పొందండి. రాజధానికి, హైవేకి, రింగ్‌రోడ్డుకి దగ్గర్లో. (నో బ్రోకర్స్) ✆ 99666 41969.

పోరంకి ప్రజల అభిరుచికి అనుగుణంగా నిర్మాణరంగంలో 20 సం॥లు అనుభవం గల ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో ప్రజల మన్ననలు పొందిన వెంచర్లలో ఇండిపెండెంట్ హౌస్, అపార్ట్‌మెంట్స్, ఖాళీ స్థలములు కలవు. ✆ 99592 22575.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

PROPERTY FOR SALE

No: 41-1/5-89/1a, 3Flrs Bldg, 900 sq.ft, Indira Clny, Klanka, VJA-13 09686346573/ 8330953528 Cost: 35 Lac Rents: 10K/M

TO-LET

3 BHK (3300 S.Ft) Duplex House for Rent. Opp: Tripuraneni Habitat Old 5-13, Bus Root. Cont: 94418 52539.

పోరంకి, సాలిపేటరోడ్, చైతన్య కాలేజి దగ్గర. S.V.G. నందు ఇండిపెండెంట్‌హౌస్ 2 B/R (No 21). కార్‌పార్కింగ్, గేటెడ్ కమ్యూనిటి అద్దెకు ✆ 94411 95128, 2555171.

కనకదుర్గమ్మ వారధి దాటిన తర్వాత తాడేపల్లి, పాతూరు రోడ్డు, అతిధి ఎన్‌క్లేవ్ నందు 3 B/R ఫ్లాట్ వుడ్‌వర్క్, కార్‌పార్కింగ్, జనరేటర్‌తో అద్దెకు కలదు. ✆ 91107 46843.

JOBS

Female సేల్స్ ప్రమోటర్స్, Benzcircleలో Home అప్లయన్సెస్ షోరూంకు కావలెను. జీతం: 8 to 12,000, Age: Below 30 Y, Inter. ✆ 73311 73685.

Wanted Sales Representatives for Selling Tractors in Nandigama, Jaggaiahpeta & Nuziveedu Surroundings. Salary+ Incentives Rs. 25,000/- Walk-in- Interview from 17th - 22nd, Aug. 17 between 10 AM - 1 PM. & 4 PM - 6 PM. at Rao Sons Agencies, Beside Raj Yuvaraj Theatre, Gandhinagar, VJA-3 ✆ 2572535, 98484 07877.

Urgently Required Telecallers for US BPO Callcenter. For Night Shifts. Sal: 8 - 12K+ Incentives. ✆ 94405 85362, 90003 27083.

Urgent Openings for Leding Telecom Company in Vijayawada Retention Executive (Field) Retention Executive (Office) ✆ 98850 18603.

Wanted Mother Teachers and Maths, Urdu, English Primary Teachers Exp & Spoken English Must. Vowel Technol School. ✆ 83670 19222, 83670 19333.

Solar Shoppe Governerpet Req. Direct Markt. Exe. with Bike & Tellecallers wtih Computer Skills Exp/ Freshers ✆ 8885064101/ 8885064103.

Wanted Delers (System Operator) in Reputed Stock Broking Company B.N.Rathi Securities Ltd. ✆ 96661 66407, 96406 42623.

Wanted Telecallers (F) for Idea Telecom. Having System Knowledge. Qul: Inter/ Degree. ✆ 98480 08022.

Wanted Managers with Experience in Recoveries for Banks. Mail: kishore-gopalss@gmail.com ✆ 90306 20000 (10 to 6 pm).

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, విజయవాడ, గుంటూరు, మంగళగిరిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572916.

శ్రీరామయ్య మెస్ నందు వెజిటేరియన్ వంటచేయుటకు వంట మాస్టరు కావలెను. (జీతం: 12,000) & ఎలక్ట్రీషియన్ కావలెను. (జీతం: 10,000 + భోజనం) ✆ 92464 01797.

బావూజిపేటలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, జీ: 9 వేలు 4 W/Off 9 గం॥ డ్యూటీ, వ: 22-45, 10th P/F 1st కే శాలరీ. ✆ 97001 39558, 73960 62532.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అపార్ట్‌మెంట్స్ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన అభ్యర్థులు కావలెను. శాలరీ & ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కలవు. ✆ 91000 83333.

Kotak Bank అనుబంధ సంస్థలో మేనేజర్స్, టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వ: 27 to 60 Yrs. జీతం + ఇన్సెంటివ్స్ 50 వేలు వరకు. ✆ 80087 29735.

Track on కొరియర్స్ గాంధీనగర్‌లో పనిచేయుటకు పికప్ బాయ్స్ పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్‌గా చేయుటకు కావలెను. ✆ 95151 13991.

ప్రముఖ షాపునందు ఆటోలో సరుకులు డెలివరి ఇవ్వడానికి (సరుకులు మోస్తూ) లైసెన్స్ కల్గిన డ్రైవర్ కావలెను. విద్యాధరపురం, VJA. ✆ 90307 84069.

గుడివాడ, కోడిగుడ్లషాపులో పనిచేయుటకు 10th చదివిన యువకుడు కావలెను. సంప్ర: 70957 52255.

హోటల్ సంతోష్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్టులు, సూపర్‌వైజర్స్ కావలెను. హోటల్ సంతోష్, బిగ్‌బజార్ ఎదురు సందు, గవర్నర్‌పేట, VJA-2. ✆ 0866- 2572714.

రిసెప్షనిస్ట్ కావలెను: సూర్యారావుపేటలోని స్కిన్ క్లినిక్‌లో పనిచేయుటకు ఇంటర్ పాసైన యువతి కావలెను. వెంటనే సంప్రదించగలరు. ✆ 99484 86858.

డేటాఎంట్రీలో అనుభవంగల లేడీ అకౌంట్స్ అసిస్టెంట్ విజయవాడ, పటమటలంకలో పనిచేయుటకు కావలెను. సంప్ర: 85230 31555.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కాశీయాత్ర, కాశీ, ప్రయాగ, నైమిషారణ్యం, గయ 9 రో॥ వ॥భో॥ 6000/- Oct-2 రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, కంచి 8రో॥ 6200/- వ॥భో॥ 7-9&20-9. సత్యసాయి సేవాసమాజ్ 7674806567

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

18న అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం



సమావేశంలో పేరయ్య, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌లు

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాణిగారితోట సీపీఐ కార్యాలయంలో శుక్రవారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నగర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ కమిటీ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. రాణిగారితోటలో బుధవారం సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, బొక్కా ప్రభాకర్‌లతో కలసి ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ బ్యాంకుల కంటే అధిక వడ్డీని ఇస్తామని ఆశ చూపి లక్షలాది మంది ఖాతాదారుల నుంచి సంస్థ వేలాది కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేయడంతో ఖాతాదారులు అయోమయానికి లోనయ్యారన్నారు. సొమ్మును కట్టిన వారు ఆ మొత్తాల కోసం ఏజెంట్లను ఒత్తిడికి లోనయ్యేలా చేయడంతో సుమారు 50 మంది ఏజెంట్లు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. అగ్రిగోల్డ్ బాధితులందరికీ న్యాయం జరిగేంత వరకు సీపీఐ సహకారంతో పోరాడతామని హెచ్చరించారు. నగరంలోని 14, 15, 16 డివిజన్లకు సంబంధించిన అగ్రిగోల్డ్ బాధితులంతా సంబంధిత బాండ్లు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన నకలు కాపీలతో రాణిగారితోటలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

విపత్తు నిర్వహణపై అవగాహన



జ్యోతి ప్రకాశనం చేస్తున్న డాక్టర్ సమరం

పటమట, న్యూస్‌టుడే: విపత్తు నిర్వహణపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీస్, కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మారిస్ స్టెల్లా కళాశాలలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ సమరం జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. విపత్తులు సంభవించినప్పుడు కలిగే నష్టాలు, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ప్రథమ చికిత్స ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ స్లీవాతుమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మారిస్ స్టెల్లా కళాశాల శిక్షణ సమన్వయకర్త డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ శిక్షణ ద్వారా విద్యార్థులు పలు అంశాలపై జ్ఞానాన్ని పెంచుకొని, కళాశాల ద్వారా సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రీజనల్ రిసోర్స్ కో-ఆర్డినేటర్ టి.అన్నమ్మ, రెడ్‌క్రాస్ సిబ్బంది, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

బస్సులో గుర్తుతెలియని వ్యక్తి గుండెపోటుతో మృతి



సీట్లోనే ప్రాణాలు కోల్పోయిన మృతుడు

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సులో గుర్తుతెలియని గుండెపోటుకు గురై బుధవారం మృతిచెందాడు. వయసు 60 ఏళ్లు ఉంటాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం నగరం నుంచి గుడివాడ వెళ్తున్న తెలుగు వెలుగు బస్సు బెంజిసర్కిల్ వద్దకు ఆ వ్యక్తి బస్సు ఎక్కాడు. అతడు మానికొండ వరకు టిక్కెట్ తీసుకున్నాడు. బస్సు తాడిగడప సెంటర్ వద్దకు వచ్చేసరికి ఇతను ఉన్నట్లుండి ఒక్కసారిగా పక్కసీట్లోకి కుప్పకూలి పడిపోయాడు. ప్రయాణికులు వెంటనే మహిళా కండక్టరు గుజ్జర్ల రాజకుమారికి తెలిపారు. ఆమె వచ్చి పరిశీలించగా అప్పటికే అపస్మారక స్థితిలోకి వెళ్లి పోయాడు. 108 సిబ్బంది వచ్చి పరిశీలిచంగా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. డ్రైవర్ సానా పవన్‌కుమార్ బస్సును పోరంకిలో నిలిపివేసి పెనమలూరు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని జేబులో మందుబిళ్లలు, సిగరెట్ ప్యాకెట్ ఉన్నాయి. ఇంతకుమించి ఆధారాలేవీ లభ్యం కాలేదు. మృతుడు మానికొండ వరకు టికెట్ తీసుకోవడంతో ఇతను మానికొండ వాసిగా పోలీసులు భావించి ఓ బృందాన్ని అక్కడకు పంపగా ఇతని వివరాలు ఏమీ లభ్యం కాలేదు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్‌కు తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న



గౌతు లచ్చన్నకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి వడ్డే, ఎమ్మెల్సీ వైవీబీ

ఉయ్యూరు, న్యూస్‌టుడే: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతులచ్చన్న అని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక గౌతులచ్చన్న సేవా సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షుడు కాగిత కొండా నేతృత్వంలో జరిగిన గౌతు లచ్చన్న జయంతి వేడుకల్లో వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పలగాని సుధాకర్ రాష్ట్ర ఎన్‌ఆర్‌ఈజీఎస్ డైరెక్టర్ గురుమూర్తిలు పాల్గొని లచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు.

నిధుల దుర్వినియోగంపై బిగుస్తున్న ఉచ్చు

- కమలాపురం డీసీ రికార్డుల స్వాధీనం
- డ్రెయిన్ నిధుల వ్యవహారంపై విచారణ

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం కమలాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీలో ఇటీవల వెలుగుచూసిన నిధుల స్వాహా వ్యవహారంలో ఉచ్చు బిగుస్తోంది. దీనిపై విచారణ నిర్వహించిన జలవనరుల శాఖ అధికారులు ప్రాథమికంగా కమిటీకి సంబంధించిన రికార్డులను సీజ్ చేశారు. దాదాపు రూ. 59 లక్షల నీరు-చెట్టు నిధులు పక్కదారి పట్టాయని డీసీ ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి చంద్రశేఖర్ చేసిన ఫిర్యాదుతో ఈ విచారణ మొదలైంది.



పెడన మండలంలోని లంకలకలవగుంట డ్రెయిన్

బ్యాంకు ఖాతాలు సీజ్...

లంకలకలవగుంట డ్రెయిన్‌లో మట్టి పనులకు సంబంధించి డ్రెయినేజ్ పెడన సెక్షన్ అధికారుల పర్యవేక్షణలో పనులు జరిగినట్లు చెక్ మెజర్‌మెంట్ చేశారు. దీనికి సంబంధించి నిధులను చినపాండ్రాకలోని ఎస్‌బీఐలో ఉన్న ఉమ్మడి బ్యాంకు ఖాతా (కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు) నుంచి డ్రా చేయాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా విజయవాడలోని పేఅండ్ ఎకౌంట్స్ కార్యాలయం నుంచి మచిలీపట్నంలోని యూనియన్ బ్యాంకు ఖాతాకు నిధులను మళ్లించారు. ఈ ఖాతాను నిబంధనలకు విరుద్ధంగా డీసీ ఛైర్మన్ గుడిశేవ సుబ్రహ్మణ్యం పేరిట తెరిపించినట్లు విచారణలో వెలుగు చూసింది. అనంతరం ఖాతా నుంచి దశలవారీగా రూ. 59 లక్షలు డ్రా చేశారని అధికారులు నిర్ధరించి, ముందుగా ఈ రెండు ఖాతాలను సీజ్ చేశారు. అనంతరం రికార్డులను విజయవాడలోని రైతుబజార్ వద్ద ఉన్న జలవనరుల శాఖ ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్లారు.

వాంగ్మూలం నమోదు...

నిధుల స్వాహా విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన ఉపాధ్యక్షుడిని జలవనరుల శాఖ ఈఈ విచారించి వాంగ్మూలం నమోదు చేసుకొన్నారు. అలాగే డీసీ ఛైర్మన్‌ను కూడా విజయవాడలో విచారించారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ లక్ష్మీకాంతం... విచారణ పురోగతిపై ఎప్పటికప్పుడు జలవనరుల శాఖ అధికారులతో సమీక్షిస్తున్నట్లు సమాచారం. దీనిలో జలవనరుల శాఖ పెడన మండల అధికారుల పాత్ర కూడా ఉందని, బాధ్యులపై చర్యలు తీసుకొని నిధులను రికవరీ చేయాలని ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికారులతోపాటు సంబంధిత వ్యక్తులపై ఉచ్చు బిగుస్తుండటం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది.

తండ్రి సెల్‌ఫోన్ కొనివ్వలేదని..

కైకలూరు, న్యూస్‌టుడే: తండ్రిని సెల్‌ఫోన్ కొని ఇవ్వమని అడిగితే మందలించాడని ఓ విద్యార్థి ఇంట్లో నుంచి పారిపోయిన సంఘటన ఇది. స్థానిక కారం మిల్లు సందుకు చెందిన శ్రీకాకుళపు ధనసాయి తండ్రిని సెల్‌ఫోన్ కొని ఇవ్వమన్నాడు. దీంతో తండ్రి మందలించడంతో ఈ నెల 4న రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుమారుడి ఆచూకీ కోసం బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో 15న తండ్రి నాగప్రసాద్ చేసిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై షబ్బీర్ అహ్మద్ తెలిపారు. ధనసాయిరామ్ ప్రయివేటు కళాశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు ఎస్సై వివరించారు.

కొవ్వాడలంక పెద్దలపై కేసులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం కొవ్వాడలంకలో కుల కట్టుబాట్లతో ప్రజల్ని హింసిస్తున్న పెద్దలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. గ్రామస్థుడు ఘంటసాల వెంకటేశ్వరరావుపై బెదిరింపులు, మానసిక, శారీరక హింసలు పెట్టిన మోరు ధనుంజయ, రంగారావు, మరికొందరిపై క్రిమినల్ కేసులను నమోదు చేసినట్లు ఎస్ఐ మణికుమార్ తెలిపారు. కట్టుబాట్లు మంచికి ఉపయోగపడాలని అమాయక ప్రజల్ని హింసిస్తే సహించేది లేదన్నారు. మిగిలిన ఏడుగురు పెద్దలపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దారు మధుసూదనరావు ముందు హాజరుపరిచినట్లు వివరించారు. రూ.100 బాండు పేపరుపై రూ.లక్ష వ్యక్తిగత పూచీకత్తుపై పెద్దలను విడుదల చేసినట్లు తహసీల్దారు వివరించారు. వచ్చే ఆరునెలల్లో ఎలాంటి పంచాయతీలు నిర్వహించి ప్రజల్ని ఇబ్బంది పెడితే రౌడీషీట్లను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

హత్యకేసులో నిందితుడి అరెస్టు

వణుదుర్రు (ముదినేపల్లి), న్యూస్‌టుడే: కోడలిని మందలించాడని తండ్రిపై కర్రతో దాడి చేసి మృతికి కారణమైన కొడుకును బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. వణుదుర్రు శివారు కొత్తపల్లికి చెందిన గంధం మారేష మద్యం మత్తులో ఇటీవల తన భార్యను దూషించాడంటూ కొడుకు నాగమల్లేశ్వరరావు దాడి చేయటంతో తీవ్ర రక్తస్రావమై మృతిచెందారు. దీనిపై మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేసిన గుడివాడ రూరల్ సీఐ శ్రీనివాస్ నిందితుడు నాగమల్లేశ్వరరావును అరెస్టు చేశారు. నిందితుడిని న్యాయస్థానానికి తరలించగా, న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.



నిందితుడు నాగమల్లేశ్వరరావు

రాజధానికి గొల్లపూడి ముఖద్వారం: మంత్రి ఉమామహేశ్వరరావు

గొల్లపూడి, న్యూస్‌టుడే: అమరావతి రాజధానికి గొల్లపూడి గ్రామం ముఖద్వారంగా మారుతుందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడి వన్ సెంటర్‌లో కౌసల్య రెసిడెన్సీ ప్రీమియం అపార్టుమెంట్ల నిర్మాణానికి బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ అమరావతి రాజధానిని కలిపేలా గ్రామానికి సమీపంలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. త్వరలో పనులు ప్రారంభించి నెల వ్యవధిలోనే పూర్తి చేస్తామన్నారు. ఫలితంగా పర్యాటకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా అపార్టుమెంట్ల నిర్మాణం సాగాలని, మరిన్ని భవనాల నిర్మాణం చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థల యజమానులు జవ్వాది నాగభూషణం, కుటుంబసభ్యులు, బిల్డర్ చింతల రాంబాబు, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, గ్రామ సర్పంచి సాదనాల వెంకటేశ్వరమ్మ, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు గూడపాటి పద్మశేఖర్, నేతలు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

సుబాబుల్ రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు

చందాపురం(నందిగామ), న్యూస్‌టుడే: సుబాబుల్ రైతుల సమస్యల పరిష్కారానికి ఈ నెలాఖరులో రాష్ట్రస్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు. మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు నాయకులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. రైతుల సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని చందాపురంలో బుధవారం మార్కెట్ యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావును కలిసి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబాబుల్ రైతుకు గిట్టుబాటు ధర అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్పీఎం కర్మాగారం రైతులకు చెల్లించాల్సిన రూ.పది కోట్ల బకాయిలపైన మంత్రి లోకేష్‌తో మాట్లాడామని చెప్పారు. కర్మాగారం యాజమాన్యాన్ని అరెస్టు చేయించి, వారి వద్ద బకాయిలు వసూలు చేయిస్తామన్నారు. ఎత్తిపోతల పథకాలకు నిరంతరం విద్యుత్తు సరఫరా అయ్యేలా చేస్తామన్నారు. వాటికి మరమ్మతులు ఉంటే చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గత 24 ఏళ్లుగా తెదేపాకు అంకితభావంతో విధేయతతో, నిజాయతీగా సేవలందించడం వల్లే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావును గుర్తించి యార్డు ఛైర్మన్‌గా నియమించారన్నారు. సుబాబుల్ రైతులకు అండగా ఉండాలని, నిజాయతీతో, వినయంగా పని చేయాలని ఛైర్మన్‌ను సూచించారు. నందిగామ మున్సిపాలిటీ పాలకవర్గం బాధ్యతతో, సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటించి అన్ని సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. కష్టపడి పని చేస్తేనే ప్రజలు గుర్తిస్తారని లేకపోతే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ పద్మావతి, వైస్‌ఛైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, జడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, ఎంపీపీలు పాటిబండ్ల జయపాల్, ప్రశాంతి, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మేకల సుధాకర్, కొండూరు వెంకటరమణ, డీఎస్పీ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఆడిట్ ప్రారంభం



రోడ్డు ఆడిట్‌లో సూచనలు చేస్తున్న రవాణా శాఖ ఉప కమిషనర్ మీరాప్రసాద్

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ప్రాంతంలో బుధవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రోడ్డు ఆడిట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర సరిహద్దు గరికపాడు నుంచి ఇబ్రహీంపట్నం వరకు దీనిని చేపట్టారు. దీనిలో రవాణా శాఖ ఉప కమిషనర్ మీరాప్రసాద్ పాల్గొన్నారు. ఈ ఆడిట్ ద్వారా ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నియమ నిబంధనలకు అనుగుణంగా జాతీయ రహదారి నిర్మాణ తీరు, భద్రతపై చేపట్టే సవరణలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఉప కమిషనర్ తెలిపారు. నెల రోజుల పాటు ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. రహదారి భద్రతే ప్రధాన ధ్యేయమని దానికి అనుగుణంగానే నివేదిక ఇస్తామని తెలిపారు. దీనిలో విద్యార్థులు, రవాణా, పోలీసు శాఖ, జాతీయ రహదారి ఉద్యోగులు భాగస్వాములవుతారన్నారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోరారు. మద్యం తాగి, శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

18లోగా ఇగ్నో కోర్సుల్లో చేరాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో 2017 జులై సెమిస్టర్‌లో చేరేందుకు ఈ నెల 18వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చని ఇగ్నో విజయవాడ ప్రాంతీయ సంచాలకుడు దోనేపూడి రామాంజనేయశర్మ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు డిప్లమా, డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలకు దరఖాస్తు చేయవచ్చని సూచించారు. రిజర్వేషన్ కేటగిరికి చెందిన విద్యార్థులు బీఏ, బీకాం, బీసీఏ, బీటీఎస్, బీఎస్‌డబ్ల్యూ, బీఎస్సీ కోర్సులకు, అన్ని డిప్లమా కోర్సులకు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి ఫీజు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. వ్యవసాయ కోర్సులకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, పట్టణాల్లో ఉంటూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న విద్యార్థులు తగిన నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత పరీక్షల తుది ఫలితాల కోసం ఎదురు చూసే విద్యార్థులు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని, అయితే 2017 సెప్టెంబరు 30వ తేదీ లోపు ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించారు. ఒకవేళ ఆ సమయానికి ధ్రువపత్రాలు సమర్పించలేకపోతే ప్రవేశం రద్దు చేయడంతో పాటుగా ఫీజులో 75 శాతం మాత్రమే తిరిగి ఇస్తామని చెప్పారు. వివరాలకు విజయవాడ కొత్తపేటలోని హిందూ హైస్కూల్లో ఉన్న ఇగ్నో కేంద్రంలో గానీ, 0866-2565253, 2565959, 9441929218 నెంబర్లలో కానీ సంప్రదించాలని ఆయన కోరారు.

ఖోఖో రిఫరీ బోర్డు కన్వీనర్‌గా ప్రసాద్



ప్రసాద్‌ను సత్కరిస్తున్న ఎస్‌పీఎస్ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం

గుడివాడ, న్యూస్‌టుడే: ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫరీ బోర్డు కన్వీనర్‌గా ఎస్‌పీఎస్ స్కూల్ పీఈటీ మడకా ప్రసాద్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆయనను నామినేట్ చేసింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రసాద్‌ను ప్రధానోపాధ్యాయుడు షేక్ జానీ సాహెబ్, ఉపాధ్యాయులు కె.పార్వతి, లతారాణి, కృష్ణజా, సునీత,నాగలక్ష్మి, కృష్ణ శ్రీనివాస్ దస్తగిరి కిశోర్ తదితరులు పూలమాలలు దుశ్శాలువాలతో సత్కరించారు.

పెసరకు ఆసరా..

తిరువూరు, న్యూస్‌టుడే

- జిల్లాలో ఈసారి తగ్గిన సాగు విస్తీర్ణం
- ఎకరానికి సగటున 4 నుంచి 6 బస్తాల దిగుబడి
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు మార్క్‌ఫెడ్ సన్నాహాలు

ప్రస్తుతం పశ్చిమ కృష్ణా పరిధిలోని పల్లెల్లో ఖరీఫ్‌లో సాగు చేసిన పెసర పంట కోత, నూర్పిడి ప్రక్రియ జోరందుకుంది. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్, రబీలో కలిపి ఏటా 1.51 లక్షల ఎకరాల్లో పెసర, మినుము, కంది పంటల సాగు సాధారణ విస్తీర్ణం నమోదవుతోంది. ఈ ఏడాది మాత్రం సీజన్ ముందుగానే ప్రారంభం కావడంతో పెసర సాగు విస్తీర్ణం తగ్గింది. పశ్చిమ కృష్ణా పరిధిలోని తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు నియోజకవర్గాల పరిధిలో గత ఏడాది 45 వేల ఎకరాల్లో సాగు చేయగా ఈ ఏడాది 25 వేల ఎకరాల్లోనే సాగయింది. ఏటా తొలకరి వర్షాలను పరిగణనలోకి తీసుకుంటూ రైతులు మెట్ట, మాగాణి భూముల్లో పెసర పంట సాగు చేస్తారు. ఈ ఏడాది మాగాణిలో వరి నాట్లు ముందుగానే ప్రారంభించటంతో కేవలం మెట్టభూముల్లో సెప్టెంబరులో మిర్చి, మొక్కజొన్న సాగు చేసే రైతులు మాత్రమే పెసర వేశారు. దీంతో గత ఏడాదితో పోల్చితే 20 వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గింది.



ఎకరానికి 4 నుంచి 6 క్వింటాళ్ల దిగుబడి

పెసర సాగుకు ఈ ఏడాది వాతావరణం అనుకూలంగా ఉండటంతో ఎకరానికి 4 నుంచి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. దుక్కులు మొదలు విత్తనాలు, ఎరువులు, కలుపుతీత, పంట నూర్పిడి వరకు ఎకరానికి రూ.5 వేల నుంచి రూ. 6 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు బదులిస్తున్నారు.

మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగాలి

గత ఏడాది పెసర పంట నూర్పిడి ప్రారంభం కాగానే వ్యాపారులు ఎక్కడికక్కడ కొనుగోలు చేపట్టారు. రైతుల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువగా కొనుగోలు చేయటంతో రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ. 4,850 ప్రకటించింది. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి జిల్లాలో ఐదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పెసర సేకరణ చేపట్టింది. ఈ ఏడాది కూడా మార్క్‌ఫెడ్ ద్వారా పెసర సేకరణకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు గ్రామాల్లో వ్యాపారులు కూడా కొనుగోలు ప్రారంభించకపోవటంతో నూర్పిడి చేసిన పంటను రైతులు ఇంటికి తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు తొందరపడకుండా కొద్ది రోజులు ఆగితే కష్టానికి తగిన ప్రతిఫలం పొందటానికి వీలుంది.

ప్రభుత్వ ఆదేశాల కోసం నిరీక్షణ

గత ఏడాది మాదిరి ఈసారి కూడా పెసర కొనుగోలు చేయటానికి సిద్ధంగా ఉన్నాం. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ కాలేదు. రెండు, మూడు రోజుల్లో మార్క్‌ఫెడ్ అధికారులు, మంత్రితో సమావేశమై చర్చించనున్నారు. ఈ సమావేశం అనంతరం కొనుగోలు కేంద్రాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. - కంచి రామారావు, మార్క్‌ఫెడ్ అధ్యక్షుడు

అడుగు వేయుతరమా?

- రూ.కోట్ల వ్యయం.. ఏడాదికే ఛిద్రం!
- నాణ్యత పాటించని గుత్తేదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- అధ్వానంగా మారిన అంతర్గత రహదారులు

రూ.కోట్లు పోస్తున్నారు.. అయినా మూణ్నాళ్ల ముచ్చటగానే తయారవుతున్నాయి. ప్రజలు నడవడానికి సైతం నానా అవస్థలు పడుతున్నారు. ప్రమాదాల బారిన పడి క్షతగాత్రులవుతున్నవారు కోకొల్లలు. జిల్లాలోని పలు ప్రాంతాల్లోని ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్లు నాసిరకపు నిర్మాణాలతో అధ్వానంగా తయారయ్యాయి. డెల్టా ప్రాంతంలో ఈ సమస్య అధికంగా ఉండగా.. పశ్చిమ కృష్ణాలోనూ అంతర్గత రహదారులు స్థానికులను అవస్థల పాలుచేస్తున్నాయి.

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని, రహదారులే అభివృద్ధి చిహ్నాలంటూ నేతలు తరచూ పేర్కొంటుంటారు. ప్రభుత్వాలు మారినా.. నాయకులు హామీలు ఇస్తున్నా.. రూ.లక్షల కోట్ల బడ్జెట్ రూపంలో వెచ్చిస్తున్నా.. గ్రామాభివృద్ధికి ప్రతీకలుగా ఉన్న రోడ్ల దుస్థితి మారడం లేదు. 13, 14వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీల ఖాతాలకు జమవుతున్నా.. అభివృద్ధి జాడే కనిపించకపోవడం గమనార్హం.. చాలా గ్రామాల్లో సరైన రహదారులు లేవు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధుల్లో ఎక్కువ భాగం పంచాయతీ కేంద్రాల్లోనే వెచ్చిస్తున్నారు. ఉపాధి హామీ నిధుల వినియోగం ఇదే తరహాలో సాగుతోంది. ఫలితంగా అనుబంధ గ్రామాల్లో అనుసంధాన వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారింది.

జిల్లాలో..

రాష్ట్ర రహదారుల పొడవు	:	283.313 కి.మీ.
జిల్లా రహదారుల పొడవు	:	1547.565 కి.మీ.
గ్రామీణ రహదారుల పొడవు	:	1052.214 కి.మీ.
పీఆర్ నుంచి ఆర్అండ్‌బీకి బదిలీ	:	586.97 కి.మీ.


కైకలూరు మండలంలోని పంచాయతీ రోడ్లు మరీ దారుణంగా తయారయ్యాయి. కొట్టాడ నుంచి జంగంపాడుకు ఇటీవల తారురోడ్డును రూ.80 లక్షలతో అభివృద్ధి చేసి గత నెలలో మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రస్తుతం అడుగడుగునా గోతులే. రోడ్డు నెర్రలిచ్చి దారుణంగా తయారైంది.

9.5 కి.మీ.కు రూ.1.80 కోట్లు

కైకలూరు: కైకలూరు నుంచి కోరుకొల్లు వెళ్లే రోడ్డులో వింజరం నుంచి తామరకొల్లు వరకు 9.5 కి.మీ. రోడ్డును ఈ ఏడాది జూన్‌లో రూ.1.80 కోట్లతో వేశారు. ఈ రోడ్డుపై పడిన గోతులను గుత్తేదారు ఇప్పటికే ఒకసారి మరమ్మతులు చేశారు. రెండేళ్ల కాలపరిమితిలో ఈ రోడ్డు అనవాళ్లు కూడా కన్పించని దుస్థితి నెలకొంది. కైకలూరు నుంచి కలిదిండి ఆర్అండ్‌బీ రోడ్డులో గోపవరం, రాచపట్నం, వరహాపట్నం, ఆరుతెగలపాడు గ్రామాల్లో రోడ్డు ధ్వంసమైంది. దీన్ని వెడల్పు చేయాల్సి ఉన్నా నాయకులు పట్టించుకోవడం లేదు. 2013లో ఈ రోడ్డులో కొన్ని గ్రామాల పరిధిలో రూ.1.70 కోట్లతో అభివృద్ధి చేశారు. అప్పటి నుంచి గోతులు పూడ్చడానికే అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు.

❖ కైకలూరు మండలంలోని వరహపట్నం - ఉప్పుటేరు రోడ్డును నాలుగేళ్ల కిందట సుమారు 11 కిలోమీటర్ల మేరకు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ రోడ్డు కనీసం రెండేళ్లపాటు అయిన మన్నికగా లేదు. అడుగడుగునా గోతులు పడి అధ్వానంగా తయారైంది. ఇటీవల ఈ గోతుల వల్ల ప్రమాదాలు కూడా జరిగాయి. దొడ్డిపట్ల పాఠశాల వద్ద గోతుల వల్ల విద్యార్థిని ట్రాక్టర్ ఢీకొంది. వరహపట్నం, సీతనపల్లి, దొడ్డిపట్ల, రామవరం, ఉప్పుటేరు గ్రామాల పరిధిలో అడుగడుగునా గోతులు ఉన్నాయి. ❖ ఆలపాడు - కొల్లేటికోట ఆర్అండ్‌బీ రోడ్డులో ప్రయాణాలు దినదినగండంగా ఉన్నాయి. సర్కారు కాలువ నుంచి అమ్మవారి ఆలయం వరకు గ్రావెల్ రోడ్డు వేశారు. వర్షాకాలంలో భక్తులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే భయపడుతున్నారు. 2014లో రూ.65 లక్షలతో దీన్ని అభివృద్ధి చేసిన అనతి కాలంలోనే ధ్వంసమైంది. అమ్మవారి భక్తులకు సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.


వరహాపట్నం నుంచి ఉప్పుటేరు ఆర్అండ్‌బీ రోడ్డు


ఆలపాడు నుంచి కొల్లేటి కోట ఆర్అండ్‌బీ రోడ్డు

మండలంలో ప్రధానంగా పడమటిపాలెం-లోడిదలంక, గుర్వాయిపాలెం-మూలలంక, మద్వానిగూడెం-పెదలంక రహదార్లు అధ్వానంగా ఉండేవి. ఇటీవల కాలంలో వాటికి మోక్షం లభించింది. గ్రామాల్లోని అంతర్గత రహదార్లు మాత్రం ఇప్పటికీ నరకం చూపిస్తున్నాయి. డ్రెయినేజీ వ్యవస్థ నీరుగారడంతో చినుకు పడితే రోడ్డుమీద కాలుపెట్టే పరిస్థితి లేదు. పెదలంక, గోపాలపురం, కాళ్లపాలెం, కొండూరు, సానారుద్రవరం తదితర గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. కోరుకొల్లు నుంచి కొచ్చర్ల వెళ్లే రహదారి పరిస్థితి కూడా అంతే. గోపాలపురంలో రహదార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇక్కడి రహదారులు పూర్తిగా బుసకతో కప్పి ఉండటంతో వీటిపై ప్రయాణం నరకప్రాయంగా ఉందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. - గోపాలపురం, సానారుద్రవరం (కలిదిండి)




తిరువూరు మండలం మునుకుళ్లలో బురదగా మారిన రహదారి

బురదకయ్యలుగా రహదారులు

తిరువూరు: నియోజకవర్గం పరిధిలోని తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లోని 71 పంచాయతీల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఒక్కో గ్రామంలో కనీసం 10 నుంచి 20 పైచిలుకు అంతర్గత రహదారులకు రెండు, మూడు మాత్రమే సిమెంట్ రహదారులుగా మారాయి. మిగిలిన గ్రామాల రహదారులన్నీ కొద్దిపాటి వర్షాలకే బురదకయ్యలుగా మారుతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురికావాల్సి వస్తోంది. మండలంలోని మునుకుళ్ల, వామకుంట్ల, జి.కొత్తూరు, లక్ష్మీపురం, మల్లేల, కాకర్ల, వావిలాల, తదితర గ్రామాల్లో రహదారులు దుర్భరంగా మారాయి.



అంతర్గతం.. గుంతలమయం

గూడూరు గ్రామీణం: గూడూరు మండలపరిధిలోని రాయవరంలో అంతర్గత రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి. ఎక్కువ శాతం రహదారులు ఏళ్లతరబడి నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఇవన్నీ లోతట్టులో ఉండటం వల్ల చిన్న వర్షం పడినా నీళ్లు నిలిచిపోతున్నాయి. ఫలితంగా చేసిన మరమ్మతులు సైతం పట్టుమని పదిరోజులు నిలవడం లేదు. గ్రామానికి వచ్చిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. తరకటూరు నుంచి మద్దిపట్లవరకు ప్రధాన రహదారి నిర్మాణం, తరకటూరుపాలెంలోని అన్ని రోడ్లను సీసీరోడ్లుగా అభివృద్ధి చేస్తున్నా తరకటూరు సెంటరు నుంచి పినగూడూరులంక వెళ్లే రోడ్డు గోతులమయంగా మారి ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది.


అభివృద్ధికి నోచుకోని తరకటూరు-పినగూడూరులంక రోడ్డు


చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తున్న చావలిపాడు కాలనీ రోడ్డు

చినుకు పడితే చిత్తడే

మండవల్లి: మండవల్లి మండలంలోని చాలా గ్రామాల్లో నేటికి సరైన రవాణా వ్యవస్థ సక్రమంగా లేదు. ముఖ్యంగా లింగాల అనుబంధ గ్రామం అడవిఅగ్రహారం, చావలిపాడుకాలనీ, కానుకొల్లు కాలనీ, మోఖాశకల్వపూడి, శింగనపూడి, ఉనికిలి, పెరికెగూడెం, చింతపాడు, కొర్లపాడు, అయ్యవారిరుద్రం గ్రామాల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ బురదతో కాలుతీసి వేయలేని పరిస్థితి ఏర్పడింది. కొల్లేరు లంకగ్రామాలు మండల, నియోజకవర్గ కేంద్రానికి వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ఆయాగ్రామాల్లో రోడ్లు పోస్తున్నా భారీవాహనాలు తిరగడం, సామర్థ్యానికి మించిన లోడులతో లారీలు వెళ్లడం.. భూమిలో కుంగుబాటువల్ల సంవత్సరంలోపే పాడైపోతున్నాయి.



గోతుల్లోనే పయనం

పెంచికలమర్రు నుంచి కొట్టాడ వెళ్లే రోడ్డు, మెయిన్ రోడ్డు నుంచి చటాకాయ, నత్తగుళ్లపాడు, వదర్లపాడుబ్రాంచ్ నుంచి సీతనపల్లి వెళ్లే రోడ్లు పెద్ద పెద్ద గోతులతో కనీసం ప్రయాణికులు నడిచివెళ్లడానికి కూడా అనువుగా లేకుండా ఉన్నాయి. నత్తగుళ్లపాడు, చటాకాయ రోడ్డు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో వేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రోడ్లపై కాస్త మట్టి కూడా వేయడం లేదు.


పెంచికలమర్రు నుంచి కొట్టాడ వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు


కార్యాలయానికి వెళ్లే మార్గంలో రెండు వైపులా హరిత శోభ

ఉద్యానవనంలా డీజీపీ కార్యాలయం



విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై తాడేపల్లి వద్ద నూతనంగా నిర్మించిన రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం హరితవనంలా స్వాగతం పలుకుతోంది. కార్యాలయం చుట్టూ రంగురంగుల ఫుట్‌పాత్‌లు, వాటి పక్కన పచ్చిక బయళ్లు, ఆ పక్కనే ఆకాశాన్ని తాకుతున్నట్లు అశోక వనాలు పులకింపజేస్తాయి. ఎక్కడా ఒక్క మొక్కను కానీ, చెట్టును గానీ తొలగించకుండా కార్యాలయం వద్ద ఉద్యానవనంలా తయారుచేశారు. రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి బుధవారం ప్రారంభించారు.


కార్యాలయం పక్కనే పచ్చదనం

బాదుడుకు బదులడుగు

- సేవాలోపాన్ని ప్రశ్నిస్తే పరిహారానికి అవకాశం
- విద్యుత్తు వినియోగదారులకు హక్కులున్నాయి

జిల్లాలో ఆక్వారంగం శరవేగంగా అభివృద్ధి చెందడంతో గడచిన ఐదేళ్లలో విద్యుత్తు వినియోగం పది రెట్లు పెరిగింది. ప్రస్తుతం జిల్లాలో విజయవాడ సర్కిల్ పరిధిలో 867 ఫీడర్లలో 15,21,962 విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఒక్క కైకలూరు నియోజకవర్గంలోనే సుమారు 60 వేల కనెక్షన్లు ఉండగా వీటిద్వారా నెలకు 2 లక్షల యూనిట్లకు వినియోగిస్తున్నారు. వినియోగంతో పాటు సమస్యలూ పెరిగిపోయాయి. చాలా సందర్భాల్లో వినియోగదారులు నష్టపోతున్నా ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక దాన్ని భర్తీచేసుకునే వీల్లేకుండా పోతోంది. వినియోగదారుల సేవల్లో ఎటువంటి ఆటంకం వచ్చినా దానివల్ల నష్టపోయినవారికి పరిహారం చెల్లించాలని ఆ శాఖ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. విద్యుత్తు సేవలు సకాలంలో అందకపోతే వినియోగదారుడు ఫిర్యాదు చేస్తే చాలు.. జాప్యానికి తగిన పరిహారం పొందవచ్చు. తమకు ఉన్న హక్కులు తెలియకపోవడంతో జిల్లాలోని చాలా మంది వినియోగదారులు నష్టపరిహారాన్ని పొందలేకపోతున్నారు. అందుకే ఈ సమాచారం మీకోసం..


విద్యుత్తు బిల్లులో తప్పులు దొర్లితే..


❖ విద్యుత్తు వినియోగదారుడు తమకు అందిన బిల్లులోని తప్పులపై ఫిర్యాదు చేస్తే. 24 గంటల్లో సమస్యను పరిష్కరించాలి. లేకుంటే బాధితునికి రోజుకు రూ.25 వంతున పరిహారం చెల్లించాల్సి ఉంటుంది.. ❖ నగర ప్రాంతాల్లో బిల్లు చెల్లించని వినియోగదారుని కనెక్షన్‌కు సరఫరా నిలిపివేస్తుంటారు. కట్టిన బిల్లు చూపిస్తే నాలుగు గంటల్లో సరఫరాను పునరుద్ధరించాలి. ❖ గ్రామీణ ప్రాంతాల్లో చెల్లించిన బిల్లు రసీదును చూపించిన 12 గంటల్లో సరఫరాను పునరుద్ధరించాలి. ఇందులో ఆ శాఖ అధికారులు విఫలమైతే రోజుకు రూ.50 చొప్పున పరిహారం చెల్లించాలి.

మీటరు సమస్యలు..



❖ విద్యుత్తు మీటరు రీడింగ్ సమస్యతో నెమ్మదిగా తిరుగుతున్నా.. ఆగిపోయినా నగర, పట్టణాల్లో ఆ శాఖ అధికారులు ఏడు రోజుల్లో, గ్రామాల్లో పదిహేను రోజుల్లో తనిఖీలు చేయాల్సి ఉంది. తరవాత 15 రోజుల్లో సమస్యను పరిష్కరించాలి. లేదంటే విద్యుత్తు శాఖ బాధితునికి రోజుకు రూ.50 చొప్పున పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఇక్కడ ఒకరి కంటే ఎక్కువ మంది బాధితులు ఉంటే నిబంధనలు వర్తించవు. ❖ మీటరు కాలిపోవడానికి వినియోగదారుడు కారణమై.. మీటరు మార్చాలని డబ్బును చెల్లిస్తే ఏడు రోజుల్లో సమస్యను పరిష్కరించాలి. లేదంటే బాధితునికి రోజుకు రూ.50 పరిహారం చెల్లించాలి. ❖ విద్యుత్తు శాఖ కారణమైతే సమస్య ఏడు రోజుల్లో ఉచితంగా పరిష్కరించాలి. ❖ ఫ్యూజ్‌ల సమస్యలు ఏర్పడితే నగర, పట్టణాల్లో నాలుగు గంటల్లోపు, గ్రామాల్లో అయితే 12 గంటల్లోపు పరిష్కరించాలి. లేదంటే బాధితులకు రూ.50, ఎక్కువ మంది ఉంటే రూ.25 చొప్పున చెల్లించాలి..

సర్వీసు మార్పు కోరితే..



❖ సర్వీసు మార్పు సేవను దస్త్రాలు, రుసుము ముట్టిన ఏడు రోజుల్లో పూర్తిచేయాలి. లేదంటే బాధితుడికి రోజుకు రూ.50 పరిహారం చెల్లించాలి. ❖ సర్వీసు కేటగిరి మార్పునకు దస్త్రాలు, రుసుము అందిన వారం రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. లేదంటే బాధితులకు రోజు రూ.50 చెల్లించాలి.. ❖ ఎల్‌టీ సింగిల్‌ఫేజ్ నుంచి ఎల్‌టీ త్రీఫేజుకు.. లేదంటే ఎల్‌టీ త్రీఫేజ్ నుంచి సింగిల్ ఫేజ్‌కు మార్చాలని వినియోగదారుడు రుసుం చెల్లించిన 30 రోజుల్లో సమస్యను పరిష్కరించాలి. లేకుంటే రోజుకు రూ.50 చొప్పున పరిహారం ఇవ్వాలి. ❖ ఎల్‌టీ నుంచి హెచ్‌టీకు లైన్ బదలాయించాలని వినియోగదారుడు కోరి రుసుము చెల్లిస్తే అవి విద్యుత్తు శాఖకు అందిన 60 రోజుల్లో సమస్యను పరిష్కరించాలి. లేదంటే బాధిత వినియోగదారుడికి రోజుకు రూ.100 పరిహారం చెల్లించాలి.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైతే..



సాధారంగా వేసవికాలంలో అతి ఉష్ణంతో, వర్షాకాలంలో నీరు, వోల్టేజీ సమస్యలతో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటుంటాయి. డిస్ట్రిబ్యూషన్ విద్యుత్తు నియంత్రిక మరమ్మతులకు గురైతే నగర, పట్టణాల్లో 12 గంటల్లోపు, గ్రామాల్లో 48 గంటల్లోపు ఇబ్బందిని తొలగించాలి. లేదంటే బాధితుడు ఒకరుంటే రోజుకు రూ50, ఎక్కువమంది ఉంటే రోజుకు రూ.25 చొప్పున చెల్లించాలి.

లైవ్‌కేబుల్ బ్రేక్‌డౌన్ అయితే..

➡ లైవ్‌కేబుల్ బ్రేక్‌డౌన్ అయితే నగర, పట్టణాల్లో 6గంటల్లో, గ్రామాల్లో 24గంటల్లో ఇబ్బందిని తొలగించాలి. లేకుంటే బాధితుడు ఒక్కరే ఉంటే రోజుకు రూ.50, ఎక్కువ మంది ఉంటే రూ.25 వంతున చెల్లించాలి. ➡ భూగర్భ కేబుల్ బ్రేక్‌డౌన్ అయితే నగర, పట్టణాల్లో 12 గంటల్లో సమస్యలను పరిష్కరించాలి. సమస్య పరిష్కారానికి విత్యుత్తుశాఖ విఫలమైతే రూ.25 చొప్పున ఆ ప్రాంతంలోని వినియోగదారులందరికి చెల్లించాల్సి ఉంటుంది.

ఉపకేంద్రం నిర్మాణ సమయంలో..



➡ ఆ ప్రాంతంలో సమస్య అధికంగా ఉండి సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడితే కమిషన్ నిర్ణయించిన గడువులోపు వోల్టేజీ సమస్య లేకుండా చూడాలి. లేని పక్షంలో ఒక బాధితుడే ఉంటే రూ.250, ఎక్కువ మంది బాధితులు ఉంటే రూ.125 వంతున చెల్లించాలి. ➡ కొత్త కనెక్షన్ అదనపు లోడు అనుమతికి వినియగదారుడు దరఖాస్తు చేసుకుంటే సంబంధిత రుసుములు విద్యుత్తు శాఖకు ముట్టిన తేది నుంచి 30 రోజుల్లో సేవలందించాలి. లేదంటే బాధితుడికి రోజుకు రూ.50 చొప్పున పరిహారం చెల్లించాలి.

ఇంకెందుకు ఆలస్యం..

ఈ రోజుల్లో విద్యుత్తు వినియోగదారులు కానివారెవరూ ఉండరు. మీ హక్కులేమిటో తెలిశాయి కదా.. ఇంకెందుకు ఆలస్యం వినియోగదారులారా.. మెరుగైన విద్యుత్తు సేవలు పొందేందుకు ప్రశ్నించి.. పరిహారం పొందే అవకాశాన్ని అందిపుచ్చుకోండి.. - మండవల్లి, న్యూస్‌టుడే

ప్రతిభ



ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
  ✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
  ✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: *12* సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15* సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15* సెప్టెంబరు

వెబ్‌సైట్: www.tspsc.gov.in

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: ***29 ఆగస్టు***

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):



37. I. ✔ II. ✔

Both I and II follows.


38. I. ✔ II. ✕

Only I follows.

39. I. ✕ II. ✕

Neither I nor II follows.

40.



I. ✕ II. ✔

Only II follows.

41. 8×20 men = 8×32 women

$\Rightarrow$ 5 men = 8 women

5 men + 8 women = 16 women

$M_1D_1 = M_2D_2$

$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$

$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square

$= \sqrt{1024} = 32$ cm.

$\therefore$ Length of rectangle

$= 2 \times 32 = 64$ cm.

Breadth of rectangle = 32 – 12 = 20 cm.

$\therefore$ Required ratio = 64 : 20 = 16 : 5

43. x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220

$\Rightarrow$ 5x + 20 = 220 $\Rightarrow$ x = 40

Second lowest number of different set

$= 2 \times 40 - 37 = 43$

$\therefore$ Required sum

= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420

Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630

$\therefore$ Required total fare

= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. (840 + 2520)

= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph

Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph

$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph

$\therefore$ Average speed of car and jeep together

$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings

$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen

= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday

= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160

= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006

$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference

$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years

$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$

= Rs. 21900

$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$

$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$

$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$

$\Rightarrow (x - 3)(5x - 3) = 0$

$\therefore x = 3$ or $\frac{3}{5}$

II. $20y^2 - 13y + 2 = 0$

$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$

$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$

$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$

$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$

Clearly, x > y

57. I. $x^3 = 878 + 453 = 1331$

$\therefore x = \sqrt[3]{1331} = 11$

II. $y^2 = 82 + 39 = 121$

$\therefore y = \sqrt{121} = \pm 11$

$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$

$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$

II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$

$\therefore x = y$

59. I. 9x – 4x = 54.55 + 15.45

$\Rightarrow$ 5x = 70 $\Rightarrow$ x = 14

II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$

$\Rightarrow y + 155 = 169$

$\Rightarrow y = 169 - 155 = 14$

$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$

$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$

$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$

$\Rightarrow (x + 5)(x + 6) = 0$

$\therefore x = -5$ or -6

II. $y^2 + 7y + 12 = 0$

$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$

$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$

$\Rightarrow (y + 3)(y + 4) = 0$

$\therefore y = -3$ or -4

Clearly, x < y

61. The pattern of the number series is :

$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$

$46 \times 2 + 6 = 98$

$98 \times 2 + 6 = 202$

$202 \times 2 + 6 = 404 + 6 =$ **410**

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :

$210 - 1^3 = 209$

$209 + 2^2 = 213$

$213 - 3^3 = 186$

$186 + 4^2 = 202$

$202 - 5^3 = 202 - 125 =$ **77**

63. (5) The pattern of the number series is :

27 + 11 = 38

38 + 33 = 71

71 + 55 = 126

126 + 77 = 203

203 + 99 = **302**

64. (3) The pattern of the number series is :

$435 - 9 \times 9 = 354$

$354 - 9 \times 8 = 282$

$282 - 9 \times 7 = 219$

$219 - 9 \times 6 = 165$

$165 - 9 \times 5 =$ **120**

65. (3) The pattern of the number series is :

$4 + 14^2 = 4 + 196 = 200$

$200 + 13^2 = 200 + 169 = 369$

$369 + 12^2 = 369 + 144 = 513$

$513 + 11^2 = 513 + 121 = 634$

$634 + 10^2 = 634 + 100 =$ **734**

Calculations (66 – 70):

$\therefore$ 25% = 75

$\therefore 100\% = \frac{75}{25} \times 100 = 300$

$\therefore$ Total females = 300

Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$

Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$

Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$

Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$

Bio-technology = 75

Total males = 700 – 300 = 400

Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$

Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$

Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$

Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$

Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$

$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference

= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :

Total students = 105 + 15 + 120 + 60 = 300

Male students = 180

$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average

$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019

$\therefore$ Required answer = 1020

72. ? $= \frac{150 \times 150}{100} + 150$

= 225 + 150 = 375

73. ? $= \frac{300 \times 750}{1000} - 1400$

= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38

$\therefore$ Required answer = 40

75. ? $= \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$

$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch

$= \frac{100}{100 - \text{loss\%}} \times$ S.P.

= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200

$\therefore$ Required S.P. of wrist watch =

Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$

= Rs. 4000

77. Fifth number

$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.

$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$

$\Rightarrow$ x + 245 = 325

$\Rightarrow$ x = 325 – 245 = 80

79. x + 4x + 5x + 60 = 360"

$\Rightarrow$ 10 x = 300° $\Rightarrow$ x = 30

$\therefore$ Required difference = 5x – x

= 4x = 4 × 30 = 120"

80. On dividing 1740 by 88,

the remainder = 68

$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉద్యమ స్ఫూర్తి.. చైతన్య దీప్తి

స్వాతంత్ర్య సంగ్రామాన్ని తెలిపిన స్వతంత్ర భారతి రూపకం

సత్యనారాయణపురం,(విజయవాడ)న్యూస్‌టుడే: తెల్లదొరల పాలనలో భారతీయులు ఎదుర్కొన్న చిత్రహింసలు వారిని ఎదిరించి నిలబడి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన పలువురు వీరులు.. మహానాయకుల పోరాట పటిమ కళ్లకు కట్టినట్లు స్వతంత్ర భారతి రూపకం ద్వారా చూపించారు రచయిత, దర్శకులు, నటుడు సురవరపు రమేష్‌బాబు. భారత స్వాతంత్ర్యసప్తతి ఉత్సవాలను పురస్కరించుకుని సాంస్కృతిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రాంగణంలో ప్రదర్శించిన స్వతంత్ర భారతి రూపకం ఆసాంతం ప్రేక్షకులను రంజింపజేసింది. 5వేల సంవత్సరాలనాటి స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను ఈ రూపకం ద్వారా సంక్షిప్తంగా ప్రదర్శించారు. దండయాత్ర, క్విట్‌ఇండియా, అల్లూరిసీతారామరాజు, ఝాన్సీలక్ష్మీభాయి, టంగుటూరి ప్రకాశంపంతులు, జగదీష్ చంద్రబోస్, రాజ్‌గురుభగత్‌సింగ్, సుఖదేవ్ వంటి పలువురు స్వాతంత్ర్యంకోసం పోరాడిన ఘట్టాలు ఆకట్టుకున్నాయి. ఈ రూపకంలో పీబీ సిద్ధార్థ, ఎస్సారార్ తదితర కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయకుడు కుమార సూర్యనారాయణను నిర్వాహకులు కోరాడ నరసింహారావు స్మారక పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో పద్మశ్రీ తుర్లపాటికుటుంబరావు, న్యాయవాదులు వరప్రసాద్, లోకనాథశర్మ, హజరత్తయ్యగుప్తా తదితరులు పాల్గొన్నారు.



రూపకంలోని దృశ్యం



భరతమాతకు వందనం

పశువులను రహదారులపై వదిలేస్తే చర్యలు : ఎస్పీ త్రిపాఠి

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లాలో పశువులను రహదారులు, బహిరంగ ప్రదేశాల్లోకి వదిలేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి బుధవారం నిర్వహించిన సెట్ కాన్ఫరెన్స్‌లో సిబ్బందికి తగు సూచనలు చేశారు. రహదారులపై సంచరించే పశువుల కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. అంతే కాకుండా అపరిశుభ్రత కారణమవడమే కాకుండా తద్వారా అనారోగ్యాలు సైతం ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం, గుడివాడ, తదితర ప్రాంతాల్లో పశువుల సంచారం అధికంగా ఉన్నట్టు గుర్తించామన్నారు. రహదారులను ఆవాసాలుగా చేసుకుంటున్న పశువులకు సంబంధించిన యజమానులు ఇకపై తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆయా పట్టణాల పోలీస్ అధికారులు, మున్సిపల్, పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పశుపోషకులకు తరచూ అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. అవసరాన్ని బట్టి స్వచ్ఛంద సంస్థల సహకారం పొందాలన్నారు. పశువులపై నియంత్రణ కోల్పోయిన యజమానులు వాటిని గోసంరక్షణ కేంద్రాలకు తరలించాలన్నారు. అందుకు భిన్నంగా రహదారులపై వదిలేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



సెట్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ఎస్పీ త్రిపాఠి

మద్యం సీసాలు స్వాధీనం

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డ్రై డే పాటించాలన్న నిబంధనలకు వ్యతిరేకంగా అమ్మకానికి ఉంచిన మద్యం సీసాలను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ కమిషనర్ లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు మచిలీపట్నం ఈఎస్ మనోహ సూచనలను అనుసరించి మంగళవారం పట్టణంలో మద్యం అమ్మకాలు నిలుపుదల చేయాలని వ్యాపారులకు సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తారన్న అనుమానంతో సీఐ వైకుంఠరావు నేతృత్వంలో సిబ్బంది విస్తృత తనిఖీలు నిర్వహించారు. బుధవారం రాత్రి పాతరామన్నపేటలో డ్రై డేను పురస్కరించుకుని ఎక్కువ ధరకు అమ్మేందుకు రహస్యంగా మద్యం నిల్వ చేశారన్న సమాచారం తెలుసుకుని దాడి నిర్వహించారు. దాడిలో వివిధ బ్రాండ్‌లకు చెందిన 208 సీసాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు అందుకు బాధ్యుడైన కె.సత్యనారాయణను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచారు. దాడిలో ఎక్సైజ్ సిబ్బంది శేఖర్‌బాబు, సురేంద్ర, తదితరులతో పాటు వీఆర్వో మధుశేఖర్ పాల్గొన్నారు.



మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ సీఐ, సిబ్బంది

జిల్లా ఆసుపత్రిలో జేసీ మెజిస్టీరియల్ విచారణ

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రిలో బుధవారం జేసీ గంధం చంద్రుడు మెజిస్టీరియల్ విచారణ నిర్వహించారు. ఈనెల 3వ తేదీన ఆసుపత్రిలో కంకిపాడు మండలం కొణతనపాడు గ్రామానికి చెందిన కె.సుధ అనే బాలింతరాలు ప్రసవానంతరం మృతి చెందిన విషయం తెలిసిందే. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మృతి చెందిందని మృతురాలి సంబంధీకులు మీకోసంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు జేసీ గంధం చంద్రుడు విచారణ చేపట్టారు. మృతురాలి బంధువులను విచారించి వాంగ్మూలం నమోదు చేశారు. ఆరోజు విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందిని విచారించారు. విచారణ అనంతరం ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసిన జేసీ వివిధ వార్డులు, వంటశాలను పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ జయకుమార్, ఆర్ఎంవో అల్లాడ శ్రీనివాసరావులు విచారణలో పాల్గొన్నారు.



ఆసుపత్రిలో విచారణ నిర్వహిస్తున్న జేసీ చంద్రుడు

పాడి పశువులకు కాల్షియం ప్రాధాన్యం

పాడి పశువులకు అవసరమయ్యే స్థూల ధాతువులలో కాల్షియం ముఖ్యమైనది. పశువు శరీరంలో ఉండే కాల్షియంలో 99 శాతం ఎముకలు, దంతాల నిర్మాణంలో ఉంటుంది. పశువుల శరీరంలో కాల్షియం తగ్గితే నీరసించిపోవడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పొదిలి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.బేబిరాణి తెలిపారు.

కాల్షియం పశువు పాల ఉత్పత్తికి, కండరాల సంకోచ, వ్యాకోచాలకు, ఎంజైములు, హార్మోన్లు సక్రమంగా పనిచేయడంలోను, నరాలను ఉత్తేజపరచడంలోను, దెబ్బల నుండి స్రవించే రక్తం గడ్డకట్టడంలోను సహకరిస్తుంది. సాధారణంగా పాడి పశువులకు రోజుకు సుమారు 120 -150 గ్రా. కాల్షియం అందించాల్సి ఉంటుంది.

పచ్చిక బయళ్లలో మేసే, వరిగడ్డి తినే పశువులకు సరిపడా కాల్షియం అందదు. కాయ జాతి పశుగ్రాసాలైన పిల్లిపెసర, అలసంద, జనుము, లూసర్న్ వంటి గ్రాసాలను కనీసం 5-10 కిలోలు మేపినప్పుడు కాల్షియంతోపాటు ఇతర ధాతువులు కూడా అందుతాయి. పశువుల ఆహారంలో కాల్షియం, భాస్వరం ధాతువుల నిష్పత్తి 2:1 ఉంటే అవి సక్రమంగా వినియోగించబడతాయి. పశువుల రక్తంలో, లీటరుకు 80-120 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. రక్తంలో ఉండవలసిన ఈ కాల్షియం మోతాదును భాస్వరం ధాతువుతో పాటు ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయి. కాల్షియం ధాతువు లోపం వలన పశువులలో వివిధ రకాలైన రుగ్మతలు కనిపిస్తాయి. అధిక పాల ఉత్పత్తి గల పశువుల్లో కాల్షియం లోపిస్తే పాలజ్వరం వచ్చే ప్రమాదం ఉంది. పశువు నీరసించి ఉంటుంది. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి పశువు చనిపోయే ప్రమాదం ఉంది. కాల్షియం తగ్గితే పశువుకు ఇంట్రావీనస్ కాల్షియం ఇంజక్షన్లు ఇవ్వాలి. దాణాలో ఖనిజ లవణ మిశ్రమం రోజుకు 50-75 గ్రాములు కలిపి ఇవ్వాలి. **- న్యూస్‌టుడే, పొదిలి**



పాల జ్వరంతో నీరసించిన ఆవు

కనకాంబరానికి పురుగుల బెడద

తూర్పు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, తదితర జిల్లాల్లో పూలసాగు ఎక్కువ. కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంద్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంద్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంద్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)



భక్తులకే ప్రాధాన్యం



- బృహత్తర ప్రణాళిక ప్రకారం ఆలయ అభివృద్ధి
- దసరా సమయంలో అందుబాటులోకి ఘాట్ రోడ్డు
- దుర్గగుడి ఈవో సూర్యకుమారి
- 'ఈనాడు-ఈటీవీ' ఫోన్‌ఇన్‌కు మంచి స్పందన



ఈనాడు, అమరావతి - ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో సెప్టెంబరు 21 నుంచి 30వ తేదీ వరకు దసరా నవరాత్రులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు లక్షల మంది భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రస్తుతం భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులపై దుర్గగుడి ఈఓ సూర్యకుమారితో 'ఈనాడు-ఈటీవీ' బుధవారం ఫోన్ ఇన్ నిర్వహించింది. ఆ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. పెద్దసంఖ్యలో భక్తులు ఫోన్ చేసి తమ సందేహాలు, సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా.. ఈఓ సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న: ఇంద్రకీలాద్రిపై పాత నిర్మాణాలు తొలగించి సంవత్సరం గడిచింది. ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదు.
- రాజారావు, విజయవాడ

ఈవో: కృష్ణా పుష్కరాలప్పుడు పాత నిర్మాణాలను తొలగించాం. బృహత్తర ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. పైన తొలగించిన నిర్మాణాల్లో ఒక్కటి కూడా నిర్మించే అవకాశం లేదు. కేవలం భక్తజన సౌకర్యాలకే ప్రాధాన్యం ఇస్తాం. భక్తులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులన్నింటినీ ఒక్కొక్కటిగా తొలగిస్తూ వస్తున్నాం.

ప్రశ్న: ప్రస్తుతం ఏడంతస్తులు ఎక్కి అమ్మవారి దర్శనానికి వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంది. దసరా వేడుకల్లో లక్షల మంది భక్తులు వస్తారు. ఘాట్ రోడ్డును దసరాకు అందుబాటులోనికి తీసుకువస్తారా? వాహనాలను కొండపైకి అనుమతిస్తారా?
- సూర్యచంద్రరావు, గవర్నర్‌పేట



ఈవో: దసరా సమయానికి ఘాట్ రోడ్డును తాత్కాలికంగా అందుబాటులోనికి తీసుకొస్తాం. వీఐపీలు, వృద్ధులు, వికలాంగులకు వేర్వేరుగా పికప్ పాయింట్లు పెట్టి అక్కడి నుంచి ఆలయం వాహనాల్లో పైకి తీసుకొస్తాం. ప్రైవేటు వాహనాలను అనుమతించం. సామాన్య భక్తులకు దర్శనానికి ఇబ్బందిలేకుండా చూస్తాం.

ప్రశ్న: అన్నదానంలో పులిహోర బదులుగా సాంబారు అన్నం పెడితే అమ్మవారి ప్రసాదంగా స్వీకరిస్తాం.
- సరళ, కృష్ణలంక

ఈవో: ఉత్సవాల సమయంలో భక్తులు ఎక్కువగా ఉంటారు. అప్పుడు అందరికీ సాంబారన్నం అంటే ఆలస్యం అవుతుంది. భక్తులకు వేచి ఉండే సమయం పెరిగిపోతుంది. అందుకే వెంటవెంటనే ఇచ్చేలా పులిహోర, పెరుగన్నం లాంటివి ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: దుర్గమ్మ అంతరాలయ దర్శనం టికెట్ రూ.300 పెట్టారు. నలుగురు కుటుంబసభ్యులతో కలిసి దర్శనం చేసుకోవాలంటే రూ.1200 కేవలం దర్శనానికే వెచ్చించాల్సి వస్తోంది. అదనంగా సెల్‌ఫోను, పాదరక్షలు, బ్యాగులు, రవాణా ఛార్జీలు కలిపితే అయ్యే వ్యయం పేద, మధ్యతరగతి వర్గాలకు పెనుభారంగా ఉంది. టిక్కెట్టు ధర తగ్గించరా?
-సారథి, సత్యనారాయణపురం.

ఈవో: కృష్ణా పుష్కరాల సమయంలో అంతరాలయ దర్శనం టిక్కెట్టు ధరను రూ.500 చేశాం. సీఎం చంద్రబాబు సూచనతో రూ.300లకు తగ్గించాం. సాధారణ రోజుల్లో టిక్కెట్టు ధరను తగ్గించమని భక్తులు, పాలక మండలి సభ్యులు సూచించారు. అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం.

ప్రశ్న: వయోవృద్ధులు అమ్మవారి దర్శనానికి రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న రెండు లిఫ్టులకు రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఉత్సవాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. మా పరిస్థితి ఏమిటి? **- వెంకటేశ్వరరావు, సత్యనారాయణపురం**



ఈవో: వయోవృద్ధులకు మల్లికార్జున మహామండపంలోని లిఫ్టుల్లో ప్రవేశానికి అవకాశం కల్పించాం. అయితే లిఫ్టును వినియోగించే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పరిష్కారం కోసం మరో నాలుగు పవర్ లిఫ్టులను నెల రోజుల్లో అందుబాటులోకి తెస్తాం.

ప్రశ్న: అంతరాలయ దర్శనానికి వెళ్లేటప్పుడు ఇతరులను క్యూలైన్లోకి మధ్యలో అనుమతిస్తున్నారు. అప్పటి వరకు క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు మరింత సమయం ఉండాల్సి వస్తోంది. రూ. 300 పెట్టి టిక్కెట్టు కొనుగోలు చేసిన తరువాత ఇతరులను మధ్యలో ప్రవేశపెట్టడం ఎంతవరకు సబబు?
- రామారావు, గవర్నరుపేట

ఈవో: అంతరాలయ దర్శనానికి వెళ్లేటప్పుడు కొందరు మధ్యలో చేరడం వాస్తవమే. ఇతర దేవాలయాలకు ఉన్నట్లు ఇక్కడ బ్రేక్ దర్శనం లేకపోవడంతో అలా చేయాల్సి వస్తోంది. ప్రొటోకాల్ ఉన్న వ్యక్తులను దర్శనానికి తీసుకువెళ్లేటప్పుడు ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతాయి. భక్తులు సహకరించాలి.

ప్రశ్న: నాలుగు బ్యాటరీ కార్లలో ఒకటే పనిచేస్తోంది. మిగతా మూడు అందుబాటులో లేవు. ఇబ్బందిగా ఉంది.
- రాఘవరావు, వన్‌టౌన్



ఈవో: డ్రైవర్ల కొరత, బ్యాటరీ ఇబ్బందుల వల్ల కొన్ని అందుబాటులో లేవు. అన్నింటినీ అందుబాటులో ఉంచుతాం.

ప్రశ్న: అన్నదాన కేంద్రం వద్ద భక్తులు చెప్పులను చేతులతో తీసి కౌంటర్‌లో పెట్టిన తర్వాత క్యూలైన్లలోకి ప్రవేశిస్తున్నారు. మధ్యలో ఎక్కడా చేతులు కడుక్కునేందుకు నీళ్లు లేవు. చెప్పులు పట్టుకున్న చేతులతోనే భోజనం చేయాల్సి వస్తోంది.?
- రాజశేఖర్, లబ్బీపేట

ఈవో: ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకుంటాం. భక్తులు మధ్యలో చేతులు కడుక్కునేలా ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న: భక్తులు తమ మొక్కుబడులు చెల్లించేందుకు ధన, వస్తురూపంలో అమ్మవారికి విరాళాలు ఇస్తుంటారు. దేవస్థానం సిబ్బంది మాత్రం వస్తువులు వద్దు.. నగదు ఇవ్వండి.. దేవస్థానానికి ఉపయోగపడతాయని చెబుతున్నారు. అలా వత్తిడి చేయడం సరైన విధానమేనా? **-శాంతి, విజయవాడ.**

ఈవో: అమ్మవారికి తయారు చేయించే ఆభరణాలు భక్తులు తమకు ఇష్టమైన కొలతల ప్రకారం తయారు చేయిస్తే అలంకరణకు సాధ్యపడవు. అమ్మవారికి అలంకరించాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలి. లేదా నగదు రూపంలో ఇచ్చినప్పుడు మాత్రమే ఉపయోగపడుతుందని సిబ్బంది చెబుతారు. మొక్కుబడులు ఉన్నప్పుడు మాత్రం వాటి విషయంలో సిబ్బంది జోక్యం చేసుకోరు.

ప్రశ్న: అమ్మవారికి నివేదన సమర్పించే సమయంలో భక్తులను నిలిపి వేయాలి. అమ్మవారి నివేదన పూర్తికాగానే భక్తులను క్యూలైన్లో వదిలిపెట్టడంతో క్షేత్రపాలక ఆంజనేయస్వామికి నివేదన సమర్పించడం సమస్యగా మారుతోంది.
- సాయికుమార్, వన్‌టౌన్

ఈవో: అమ్మవారికి నివేదన సమర్పించే సమయం 12 నుంచి 12.20 గంటలు. ఆ సమయంలో అమ్మవారితో పాటు క్షేత్రపాలకునికి కూడా నివేదన సమర్పించాలి. ఆ సమయంలో భక్తులను వదిలిపెడితే అక్కడున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: దుర్గగుడి ఘాట్ రోడ్డు సహా అన్నీ మూసివేసి నాలుగు నెలలు గడుస్తోంది. ఎన్ని రోజులు మరమ్మతులు చేస్తారు. మల్లికార్జున మహామండప మార్గంలో అమ్మవారి దర్శనం చేసుకోవడం కష్టంగా ఉంది. **- దేవి, విజయవాడ**



ఈవో: ఘాట్ రోడ్డును మరమ్మతుల కోసం మూసివేశాం. దసరా ఉత్సవాల తర్వాత మళ్లీ మూసేసి కొంతకాలం పనులు చేపడతాం. గతంలో లాగే క్యూలైను నిర్మాణం చేసి ఘాట్ రోడ్డు మీదుగా భక్తులను దసరా ఉత్సవాల్లో దర్శనానికి అనుమతిస్తాం.

ప్రశ్న: లిఫ్టు మార్గంలో మహిళలు అమ్మవారి దర్శనం చేసేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దసరా ఉత్సవాల్లో కుంకుమార్చన పూజ చేయించుకునేవారికి లిఫ్టులో అవకాశం ఉంటుందా?
- లక్ష్మీదుర్గ, సీతారామపురం

ఈవో: ప్రస్తుతం రెండు లిఫ్టులు మాత్రమే ఉన్నందున ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమే. ఉన్న లిఫ్టులు వృద్ధులు, వికలాంగులకు కేటాయించినందున కుంకుమార్చన పూజకు వచ్చే మహిళలకు లిఫ్టు సౌకర్యం కల్పించలేం. కుంకుమార్చన కోసం వచ్చేవారిని ప్రత్యేకంగా తీసుకొచ్చే ఏర్పాట్లు చేయనున్నాం.

ప్రశ్న: దసరాలో వయోవృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకంగా ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా.? **- వేణుగోపాలశర్మ, మొగల్రాజపురం**

ఈవో: దసరాలో వయోవృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకంగా కొన్ని పికప్ పాయింట్లను ఏర్పాటు చేస్తాం. అక్కడికి చేరుకుంటే ప్రత్యేక బస్సుల్లో కొండపైకి తీసుకెళ్లి దర్శనం చేయిస్తాం. ఎక్కడెక్కడ పికప్ పాయింట్లు పెడతామనే వివరాలు పోలీసులతో చర్చించి పత్రికల ద్వారా వెల్లడిస్తాం.

ప్రశ్న: ఇంద్రకీలాద్రి కింది భాగంలో వాహనాల పార్కింగ్ విషయంలో ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **- రమణ, భవానీపురం**




ఈవో: వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమే. కుమ్మరిపాలెం వద్ద శాశ్వతంగా ఆలయానికి సంబంధించిన పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం. వాహనదారులు అక్కడే భద్రంగా వాహనాలను నిలుపుకోవచ్చు. అక్కడి నుంచి దేవస్థానం బస్సుల్లో ఆలయం వద్దకు చేరుకుంటారు. దీనికి కొంత సమయం పడుతుంది.



హాయ్! బుజ్జీ!!

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!

ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.



- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకెక్కింది.



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

– ఎమర్సన్



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = తోయు
- మకరం = మొసలి

కథ



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

ఒక అరటి పండ్ల అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

నోటు పాట్లు!

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపిరాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్టుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.


నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకడేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

– గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

– జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి

భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకుంటాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!



– అంజి, చాడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

– ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక చిరుత ఉరక

– ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?







ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! ఏది భిన్నం: C జతపరచండి: 1.సి 2.డి 3.బి 4.ఎ ఎవరు నేను: Problem

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: జగన్మోహిని (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమ ఘుమలు 'చెనా బీట్‌రూట్ మసాలా', మీచేతి వంట 'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ', జస్ట్ ఎ మినిట్ 'క్యాబేజ్ శాండ్‌విచ్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్-2(రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – పాలకాయలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – ఆహాతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగల బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ పకోడి, సా.5.15: స్నాక్స్ – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

భక్తి TV: **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా:ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

న్యాయ పరిపాలనలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: అర్హులైన ఎస్సీ న్యాయశాస్త్ర పట్టభద్రులకు న్యాయపరిపాలనలో మూడు సంవత్సరాలు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు పీఎస్ఏ ప్రసాద్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణ నిమిత్తం ఎనిమిది సీట్లు ఉన్నాయని, ఎంపికైన అభ్యర్థులకు 36 నెలల పాటు ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్యాసిక్యూటర్ల వద్ద శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ కాలంలో నెలకు రూ.1,000 స్టైఫండ్ ఇస్తారని, శిక్షణ కాలానికి అవసరమైన పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం రూ.6,000 చెల్లిస్తారని చెప్పారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2 లక్షలకు మించకూడదని తెలియజేస్తూ అవసరమైన సర్టిఫికెట్లతో పాటు బార్ కౌన్సిల్ ధ్రువీకరణ పత్రాల నకళ్లను దరఖాస్తుకు జత చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి దరఖాస్తులు ఉచితంగా పొందవచ్చని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సర్దార్ జీవితం భావితరాలకు ఆదర్శం

మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణ

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న జీవితం భావి తరాలకు ఆదర్శమని మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణ రావు అన్నారు. సర్దార్ జయంతిని పురస్కరించుకుని బుధవారం బస్టాండు సెంటరులోని ఆయన కాంస్య విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అవిశ్రాంత పోరాటయోధుడు లచ్చన్న తాను ఎంచుకున్న సిద్ధాంతాల కోసం త్రికరణశుద్ధిగా కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. అనేక ఉద్యమాలకు సంబంధించి బడుగు, బలహీన వర్గాలకు తగు అండదండలు అందించి సంఘటిత శక్తిగా తీర్చిదిద్దిన ఘనుడని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఆయన నిరంతరం పేద వర్గాల జీవనస్థితి మార్పును కోరుకునే వారన్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ సర్దార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి స్వాతంత్రోద్యమాల్లో ఆయన ఒక వ్యక్తిలా కాకుండా శక్తిలా వ్యవహరించిన పోరాటయోధుడంటూ కొనియాడారు. అణగారిన వర్గాల గాంధీగా ఆయన్ను అభివర్ణించారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్, ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు బూరగడ్డ రమేష్‌నాయుడు, నారగాని ఆంజనేయప్రసాద్, కుంచే నాని, తలారి సోమశేఖర్, తదితరులతో పాటు పలువురు భాజపా, వైకాపా నాయకులు లచ్చన్నకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



గౌతు లచ్చన్నకు నివాళులర్పించిన మంత్రి, కొల్లు రవీంద్ర, ఎంపీ, కొనకళ్ళ నారాయణ తదితరులు

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	10:55	బుధవారం మినహా
విశాఖపట్నం	15:35	బుధవారం మాత్రమే
తిరుపతి	7:55	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	15:50	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో వేకువ జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

✪ మల్లికార్జున మహా మండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కళ్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు నిర్వహిస్తారు.

✪ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 108 బంగారు పుష్పాలతో పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,500 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

20న జిల్లా ఈత పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20న గాంధీనగర్‌లోని సర్ విజ్జి నగర పాలక సంస్థ ఈత కొలనులో జిల్లా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌తో పాటు జిల్లా జట్టును ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి ఐ. రమేష్ తెలిపారు. గ్రూపు-1, సీనియర్ కేటగిరీ క్రీడాకారులు ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 17వ తేదీ లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఛాంపియన్‌షిప్‌లో మెరుగైన ప్రతిభ ప్రదర్శించిన అథ్లెట్లను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 10వ తేదీన విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చౌటపల్లి(వీరులపాడు)న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చౌటపల్లి గ్రామంలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) భవనాన్ని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు గద్దె అనూరాధ, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన అనంతరం గత ఏడాది ఆప్కాబ్ రూ.10 వేల కోట్ల టర్నోవర్ లక్ష్యం కాగా రూ.10,700 కోట్ల టర్నోవర్ సాధించిందన్నారు. ఈ ఏడాది 11,700 కోట్ల టర్నోవర్ సాధించగా, రూ.108 కోట్ల లాభం వచ్చిందన్నారు. ఆప్కాబ్ ద్వారా తొమ్మిది శాతం వడ్డీకే గృహ రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: వస్తు సేవల పన్ను (జీఎస్టీ)పై ప్రజలకు, వ్యాపారస్తులకు అనేక సందేహాలు ఉన్నాయని, ఈక్రమంలో వీరికి వివరాలను తెలియజేసేలా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సూచించారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ, జీఎస్టీ వల్ల చిన్న తరహా వ్యాపారులకు నష్టం వస్తోందని ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో తెల్లరేషను కార్డులు కలిగిన 12 లక్షల మందికి, ఏడు లక్షల మంది ఉపాధి కూలీలకు జీఎస్టీపై అవగాహన కలిగేలా 20 లక్షల కరపత్రాలను ముద్రించి పంపిణీ చేయాలన్నారు. జీఎస్టీపై వినియోగదారులు, వ్యాపారుల్లో ఉన్న అపోహలను తొలగించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వాణిజ్య పన్నుల జాయింటు కమిషనర్లు వై.కిరణ్‌కుమార్, వి.రఘునాథ్, వివిధ వ్యాపార రంగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జీఎస్టీపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

కొల్లేరులో పర్యావరణానికి హాని కల్పిస్తే చర్యలు

కొల్లేరు సరస్సు, అభయారణ్యంలో చేపల సాగు, పర్యావరణానికి హాని కలిగించే చట్టవ్యతిరేక చర్యలపై కఠినంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. కొల్లేరులో అనధికారిక చెరువుల తవ్వకాలపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో నగరంలోని తమ విడిది కార్యాలయంలో అటవీ శాఖ, వైల్డ్ లైఫ్, రెవెన్యూ, పోలీసు అధికారులతో బుధవారం కలెక్టరు సమావేశాన్ని నిర్వహించారు.

పల్లె నిద్ర తప్పనిసరి

మండలాల ప్రత్యేకాధికారులు తప్పనిసరిగా పల్లె నిద్ర చేయాలని కలెక్టరు ఆదేశించారు. నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి నిర్వహించిన దూర, దృశ్య, శ్రవణ సదస్సులో కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి అధికారి పల్లె నిద్ర చేయాల్సిందేనన్నారు. పల్లె నిద్రను కేవలం నామమాత్రంగా కాకుండా ప్రభుత్వ పథకాల అమలు తదితరాలపై గ్రామాల్లో చర్చించాల్సి ఉందన్నారు. ప్రత్యేకాధికారులు తాము చేసిన పల్లె నిద్ర అంశాల పూర్తి నివేదికను అందజేయాలన్నారు.

అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.60 లక్షల విరాళం

విజయవాడ సబ్‌కలెక్టరేట్: జిల్లాలోని 30 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు తమ వంతు సాయంగా స్వయం సహాయ సంఘాల సభ్యులు రూ.60 లక్షలను విరాళంగా ప్రకటించారు. ఈక్రమంలో సదరు సమ్మతి పత్రాన్ని బుధవారం రాత్రి నగరంలోని విడిది కార్యాలయంలో కలెక్టరు బి.లక్ష్మీకాంతంకు డీఆర్డీఏ పీడీ డి.చంద్రశేఖరరాజు అందజేశారు. విజయవాడ గ్రామీణ మండలం గొల్లపూడి టీటీడీసీలో ఇటీవల నిర్వహించిన జిల్లా సమాఖ్య సమావేశంలో ఒక్కో సభ్యురాలు రూ.10ల చొప్పున విరాళం ఇవ్వడానికి తీర్మానం చేశారు. దీని ప్రకారం జిల్లాలో 6 లక్షల మంది సభ్యులున్నారు. వీరిచ్చే విరాళం మొత్తం రూ.60 లక్షలు అవుతుంది. ఈనేపథ్యంలో సదరు విరాళాల సమ్మతి పత్రాన్ని కలెక్టరుకు అందజేశారు. జిల్లాలో 177 అంగన్‌వాడి కేంద్రాలకు భవనాలను నిర్మించే ప్రక్రియను ప్రారంభించారు. ఒక్కో భవనానికి రూ.7 లక్షల మేర వ్యయం కానుంది. రూ.5 లక్షలను ఉపాధి హామీ పథక నిధుల నుంచి మంజూరు చేస్తుండగా, మిగతా రూ.2 లక్షలను దాతలను స్వీకరించేలా నిర్ణయించారు. ఈక్రమంలో 30 భవనాల నిర్మాణాలకు మొత్తం రూ.60 లక్షలు ఇచ్చేలా స్వయం సహాయ సంఘాల వారు ముందుకు రాగా వీరిని కలెక్టరు ప్రశంసించారు. సమ్మతి పత్రం అందజేసిన కార్యక్రమంలో డీఆర్వో ఎం.వేణుగోపాలరెడ్డి, విజయవాడ ఆర్డీఓ ఎస్.హరీష్, ఐసీడీఎస్ పీడీ కె.కృష్ణకుమారి,గనుల శాఖ ఏడీ సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

ఒక్కొక్కటిగా పరిష్కారం..

ఫలితాన్నిచ్చిన కలెక్టర్ పల్లెనిద్ర

చిన్నాపురం (పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం చిన్నాపురం గ్రామంలో జరిపిన పల్లెనిద్ర సత్ఫలితాలను ఇస్తోంది. ఇటీవల పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోగా తాజాగా వికలాంగులకు ఇచ్చిన హామీలు కూడా నెరవేరాయి. కలెక్టర్ ఇటీవల చిన్నాపురంలో చేసిన పల్లెనిద్రలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో పలువురు ప్రత్యేక అవసరాల చిన్నారులకు మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ చేయాలని కలెక్టర్‌ను కోరగా ఆయన అక్కడికక్కడే మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే బుధవారం మూడుచక్రాల సైకిల్‌ను సంబంధిత అధికారులు అర్హులకు అందజేశారు. మురాల వెంకటేశ్వరరావు, బొద్దుల సునీత, కొండపల్లి గోపిరాజు అనే ముగ్గురు వికలాంగులకు సైకళ్లు సమకూరాయి. మిగిలిన సమస్యలు కూడా త్వరగా పరిష్కారానికి నోచుకుంటే చిన్నాపురంలో అభివృద్ధి ఆనవాళ్లు కనిపిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



మూడు చక్రాల సైకిల్‌పై చిన్నారి

హమ్మయ్య ! ట్యాబ్‌లు వచ్చాయి

గంపలగూడెం, న్యూస్‌టుడే

జిల్లాలో గతేడాది నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ట్యాబ్‌లు అందజేయనుంది. జిల్లాలోని 50 మండలాలకు చెందిన 320 మంది విద్యార్థుల వరకు 'లెనోవా' సంస్థకు చెందిన ట్యాబ్‌లు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం లెనోవా సంస్థ ట్యాబ్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సరఫరా చేయగా అక్కడ నుంచి మండల వనరుల కేంద్రాలకు చేరాయి. మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో విద్యాశాఖాధికారులు సదరు విద్యార్థులకు అందజేస్తారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తోంది. 2015లో మార్చిలో నిర్వహించిన పరీక్షలో ప్రతిభా వంతులైన విద్యార్థులకు తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.20వేలు, ప్రశంసాపత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు. 2016 మార్చిలో నిర్వహించిన పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రంతో పాటు ట్యాబ్ కూడా బహుకరిస్తామన్నారు. అయితే గతేడాది అక్టోబరులో విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సదరు విద్యార్థులకు ప్రశంసాపత్రం, నగదు పుస్తకాలు మాత్రమే అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ట్యాబ్‌ల కోసం గత ఏడాదిగా విద్యార్థులు నిరీక్షిస్తున్నారు. ఇప్పటికే ప్రథమ ఇంటర్ పూర్తి చేసుకుని ద్వితీయ ఇంటర్ సగానికి వచ్చారు. మరికొందరు పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరారు. సదరు విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానం వృద్ధి చేసుకునేందుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఒక్కో మండలానికి 6వ వరకు సరఫరా చేశారు. 2016లో ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థుల జాబితాలు విద్యాశాఖాధికారుల వద్ద ఉన్నాయి. ఆ మేరకు సదరు విద్యార్థులకు మండల కేంద్రాల్లో ఒకట్రెండు రోజుల్లో ట్యాబ్‌లు అందజేస్తారు. గంపలగూడెం మండలంలో ఆరుగురు విద్యార్థులకు 2016లో ప్రతిభా పురస్కారాలు అందజేయగా సదరు విద్యార్థులకు ట్యాబ్‌లుగా వచ్చాయని ఎంఈవో సోమశేఖర్‌నాయక్ తెలిపారు.



ట్యాబ్

నిరీక్షణ ఫలించింది: వి.శివచంద్రప్రియ, గంపలగూడెం



గతేడాది ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యాను.. అప్పట్లో నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. ట్యాబ్ అందజేయడంలో నెలల తరబడి జాప్యం కావడంతో నిరాశకు గురయ్యాను. విజయవాడలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. సాంకేతిక విజ్ఞానానికి ట్యాబ్ అవసరం. ప్రభుత్వం ఇపుడు అందజేస్తుందని తెలియడంతో ఎంతో సంతోషంగా ఉంది. మా నిరీక్షణ ఫలించింది.

సద్వినియోగం చేసుకుంటాను: వి.కృష్ణ హనీత, గంపలగూడెం



పాలిటెక్నిక్ అభ్యసిస్తున్న నాకు ట్యాబ్ ఎంతో అవసరం. గతేడాది నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదిగా ట్యాబ్ కోసం ఎదురు చూస్తున్నాను. ఇపుడు ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు ట్యాబ్‌లు కూడా ఇస్తున్నట్లు అధికారులు చెప్పడం ఆనందంగా ఉంది. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తోన్న చేయూత అభినందనీయం. ట్యాబ్ సద్వినియోగం చేసుకుంటాను.

ఆర్గానిక్ సర్టిఫికేషన్ తప్పనిసరి

పటమట, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించే రైతులు తమ ఉత్పత్తులను ప్రీమియం ధరకు అమ్మాలంటే ముందుగా ఆర్గానిక్ సర్టిఫికేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి అన్నారు. నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ ఎక్స్‌పోలో బుధవారం రైతులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడేళ్ల పాటు నిరంతరం సేంద్రియ పద్ధతులను పాటించి పంటలను పండిస్తే రైతులకు మొదటి సంవత్సరం ఇన్ కన్వర్షన్ సర్టిఫికెట్ ఇస్తారన్నారు. మూడో సంవత్సరం పూర్తయ్యేసరికి పూర్తి సర్టిఫికెట్ ఇస్తారని చెప్పారు. సర్టిఫికెట్ పొందిన రైతులు ఈ ఉత్పత్తుల మార్కెట్‌లో తమ పంటను మంచి ధరకు అమ్మవచ్చని పేర్కొన్నారు. దళారుల బెడద లేకుండా నేరుగా వినియోగదారునికి అందించవచ్చని తెలిపారు. సదస్సులో వేదిక్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఏజన్సీ నుంచి డాక్టర్ మౌనిష్, అత్తిలి ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఉపాధ్యక్షుడు నారాయణ రైతులు, ఉత్పత్తిదారుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం నర్సరీ మేనేజ్‌మెంట్ రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, కడప జిల్లాల నుంచి దాదాపు 200 మంది రైతులు పాల్గొని నర్సరీ పెంపకంలో ఆధునిక పద్ధతులు గురించి నర్సరీలో చీడపీడల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో డాక్టర్ వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ, ఎన్‌హెచ్‌బి, ఎన్ఐపీహెచ్ఎం నుంచి శాస్త్రవేత్తలు పాల్గొని చర్చించారు. ఉద్యాన శాఖ నుంచి ధర్మజ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, ఏపీఎంఐపి నుంచి ప్రాజెక్టు ఆఫీసర్ సూర్యప్రకాష్, నెటాఫిన్ నుంచి సుబ్బారావు, జైన్ ఇరిగేషన్ సిస్టమ్ వారు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సూక్ష్మ సేద్యం గురించి నర్సరీ రైతులకు వివరించారు. సేంద్రియ పద్ధతుల్లో ఉద్యాన పంటలు పండించే రైతులు, బయ్యర్స్ సమావేశాన్ని నిర్వహించారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల రైతులు ఇందులో పాల్గొన్నారు. ఏపీఎంఐపీ ప్రాజెక్టు ఆఫీసర్ సూర్యప్రకాష్, డీడీహెచ్‌లు పావులూరి హనుమంతరావు, ఎస్.రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న రైతులు

19న జిల్లా యోగాసన ఛాంపియన్‌షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19న జిల్లా యోగాసన ఛాంపియన్‌షిప్‌ను పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తామని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీవీ రామారావు, ఎల్.మురళీకృష్ణ తెలిపారు. బుధవారం నగరంలోని యోగా సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎనిమిదేళ్ల నుంచి 35 ఏళ్లు పైబడిన వారిని ఏడు కేటగిరీలుగా విభజించి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 9వ తేదీ నుంచి మూడు రోజుల పాటు తిరుపతిలో నిర్వహించే 42వ రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు శ్రీలంకలో జరిగిన యోగా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరపాలక సంస్థ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన నగర మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ జె.నివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో యోగా శిక్షకులు జి.సూర్యచంద్రకుమారి, కె.సాయిబాబు పాల్గొన్నారు.